కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 3, మార్చి 2023 | 16 పేజీలు

వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

## తృతీయ పుష్కరోత్సవ ప్రయుక్త బ్రహ్మోత్సవ వేడుకలు



16లో...

గుండెపోటుకు

# సీపిఆర్ శ్రీరామ రక్ష




ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు సిపిఆర్‌లో శిక్షణ
వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం
ప్రభుత్వ ఆలోచన
హర్షణీయమంటున్న ప్రజలు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్‌ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయిం చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త

ఉరుకుల పరుగుల జీవితం. నేటి సమాజంలో మనిషి జీవితం యంత్రంలా తయారైంది. రోజుకు రెండు మూడు రకాల పనులు చేసుకోకపోతే కుటుంబం గడవడం కష్టం. రోజు రోజుకూ పనిభారం పెరుగుతుంది. ప్రస్తుత పరిస్థితులను అధిగమించాలంటే యంత్రంలా పనిచేయక తప్పదు. ఈ నేపథ్యంలోనే మానవులపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోక తప్పడం లేదు. ప్రధానంగా కరోనా మహమ్మారి

వివరాలు 2లో..



వంట గ్యాస్ ధరల పెంపుపై మిన్నంటిన

# నిరసనలు

సామాన్యుడికి గుదిబండలా మారిన గ్యాస్ బండ పెంచిన ధరలను తగ్గించాలని మంత్రి గంగుల డిమాండ్



2లో..



**కరీంనగర్, ప్రభాతవార్త :** మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవ్వడంతోనే కేంద్రం ప్రభుత్వం మరోసారి వంట గ్యాస్ ధరలను పెంచి, పేద ప్రజలపై భారాన్ని మోపిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, నాయకులు పాల్గొని ఆందోళన చేపట్టారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలే

# పేదలకు వరం

కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వరంగా మారాలని కరీంనగర్ జిల్లా ఆర్.వి.కర్ణన్ అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ శాఖ, సెంటర్ ఫర్ రూరల్ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

2లో..

దళిత బంధు పెండింగ్ యూనిట్ల

# గ్రౌండింగ్ పూర్తి చేయాలి

ఫామ్‌ఆయిల్ పంట సాగుపై రైతులకు చైతన్యం కల్పించాలి
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2వ పేజీలో...



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 02, ప్రభాతవార్త:** జిల్లాలో దళిత బంధు పెండింగ్ యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఫామ్‌ఆయిల్ పంట సాగు, దళిత బంధు, స్వచ్ఛ సర్వేక్షన్, పిఎంఎప్ఎంఈ స్కీం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. దళిత బంధు యూనిట్లకు సంబంధించి యూసీలను సబ్మిట్ చేసి యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని ఎస్సీ కార్పోరేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# వంట గ్యాస్ ధరల పెంపుపై మిన్నంటిన నిరసనలు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత పాలనలో పేద ప్రజలకు ఎప్పుడూ నిత్యావసర ధరలు అందుబాటులో ఉండేవని, కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్లలో అత్యధికంగా ధరలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాల క్రితం 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు 1200 రూపాయలకు చేరిందన్నారు. భారతదేశ చరిత్రలో ఇంత మొత్తంలో ధరలు పెంచిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బడా





కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై భారం మోపుతోందని ఆరోపించారు. పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రజల రక్తాన్ని కేంద్ర ప్రభుత్వం పీలుస్తుందన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేదంటే రాబోయే రోజుల్లో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు

**ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**
**మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం**
**అయితే సెక్షన్ 304-II కేసులు నమోదు**
**డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దు**
**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఫిబ్రవరి నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్‌లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 690 మంది వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో,పాత నేరాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ 1454 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా జరిమానాలు విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-11 కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులను సిఫారసు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతోపాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

**అవగాహన కార్యక్రమాలు....కౌన్సిలింగ్‌లు..:** తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలను వీడియో ప్రొజెక్టర్‌పై,పోలీస్ కళాబృందం ద్వారా జిల్లా పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది.పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది.మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడుతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన, మద్యం తాగి



వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం,సూచనలు చేయడం,వివిధ ఆటో స్టాండ్‌లో ఉన్న డ్రైవర్లకు నియమ నిబంధనలు వివరించడం,కళాశాలలకు వెళ్ళి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.



## గుండెపోటుకు సీపీఆర్ శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపించినప్పటి నుండి ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయి. ముఖ్యంగా గుండెపోటు సమస్య తీవ్రమైంది. మామూలుగా గుండెపోటు అనేది కార్డియో వాసు క్యులర్ సమస్య. ఈ సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. గుండెపోటు రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. తక్కువ వయస్సు ఉన్న వారు కూడా ఈ మధ్య కాలంలో గుండెపోటుకు గురవుతున్నారు. ఛాతీలో విపరీతమైన నొప్పి ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. గుండెపోటు వచ్చే ముందు ఛాతీలో విపరీతమైన నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శరీరంలో తీవ్రమైన అలసట కలుగుతుంది. గుండెపోటు అనేది గుండె యొక్క కండరాలకు రక్తం వెళ్లకుండా నిలుపుదల చేస్తుంది. హై బీపీ, హైపర్ టెన్షన్ ఉండడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా హై బీపీతో పాటు షుగర్ వ్యాధి ఉండి షుగర్ లెవల్స్ అప్ అండ్ డౌన్ అయితే కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. డిప్రెషన్‌తో బాధపడే వారు కూడా కొన్ని సందరా ్భల్లో హార్ట్ ఎటాక్‌కు గురవుతుంటారు. పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారు నడుస్తూ ప్రయాణిస్తూ మాట్లాడుతూ గుండెపోటుకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో పలుచోట్ల ఈ రకమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనుల్లో నిమగ్నమైంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణ దిశగా ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసిఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే శిక్షణ కార్యక్రమాని ్న ప్రారంభించారు. వైద్య అధికారులు శిక్షణ తీసుకున్న అనంతరం మండల స్థాయిలో ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆకస్మిక గుండెపోటు సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్‌లో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంటున్నారు. అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చి అక్కడే పడిపోతే సమీపంలో ఉన్న వారు రెండు చేతులతో ఛాతీపై బలంగా నొక్కాలి. అనంతరం రెండు ముక్కు రంధ్రాలు మూసి నోట్లోకి గట్టిగా గాలి ఊదాలి. ఈ విధంగా మూడు, నాలుగు సార్లు చేయడమే సిపిఆర్ అంటారు. ఇలా చేస్తే తిరిగి గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే శిక్షణ అమలుకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. సడెన్ కార్డియాక్ అరెస్టుకు గురైన వారికి సిపిఆర్ ఎలా చేయాలో తెలియనందున ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముందుకు వచ్చింది. ప్రతి ఒక్కరు పది కాలాల పాటు ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భావిస్తారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో దోహదపడనున్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే పేదలకు వరం

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు వరంగా మారాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన పథకాలను ప్రవేశపెడుతూ అభివద్ధిలో ప్రగతిపథంలో దూసుకుపోతోందని, ఈ పథకాల వల్ల సామాన్యుల ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగవుతున్నాయన్నారు. కీలక ఉపన్యాసకులుగా విచ్చేసిన ఆచార్య గంటా చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లోని ప్రజలకు మౌళిక వసతులు కల్పించడానికి, వారి సమస్యలను తీర్చడానికి నవీన పథకాలు ప్రవేశపెట్టడానికి మేథోమథనం అవసరమన్నారు. అప్పుడే ఈ పథకాలు ప్రజలకు చేరువవుతాయన్నారు. వీటి కొరకు రాజకీయ ప్రతినిధులు, మేథావులు, సామాజికవేత్తలు కలిసి ఈ పథకాల అవశ్యకత, వాటి వల్ల ప్రజలకు వచ్చే ప్రయోజనాలపై చర్చించి తయారు చేయాలని, అప్పుడే ఈ పథకాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆచార్య చెన్న బసవయ్య మాట్లాడుతూ ప్రజా పథకాలన్నీ కొన్ని సూత్రాలతో ప్రణాళికలతో, ఆచరణలను దృష్టిలో ఉంచుకొని తయారు చేయాలని, వాటి ఫలితాలు విధివిధానాలు చాలా మౌళికంగా విశ్లేషించుకోవడమే కాకుండా వాటి మూల్యాంకణ పద్ధతులు రచించుకున్నప్పుడే మంచి పథకాలు తయారవుతాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకశాల మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో మొదలై ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ జీవనంలో మార్పులు తెచ్చాయన్నారు. వీటిని ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆచార్య వర్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ఆర్థిక ఆవలంబనలకు, వారి జీవనశైలి మారడానికి తోడ్పడాలని అన్నారు. ఇలాంటి సదస్సులు ఇంకా చాలా జరుపుకోవాలని, వాటి వల్ల ప్రభుత్వ పథకాల తీరు, వాటి మార్గదర్శకాలు అందరికీ తెలుస్తాయన్నారు. సదస్సు నిర్వాహకులు డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంగా సంక్షేమ పథకాలు అనే ఈ సదస్సు వివిధ పథకాల ఆచరణ, వాటి అమలు, వాటి నిర్వాహణపై వచ్చిన సామాజిక మార్పుల్ని అధ్యయనం చేయడం, పథకాల ప్రభావం అంచనా వేయడమే ఈ సదస్సు ఉద్దేశ్యం అన్నారు. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధకులు, అధ్యాపకులు, సదస్సు కో కన్వీనర్ డాక్టర్ మనోహర్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాఫర్, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, ఆచార్య భరత్, ఆచార్య సాయిలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత బంధు పెండింగ్ యూనిట్ల
# గ్రౌండింగ్ పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

గ్రౌండింగ్ అయిన యూనిట్ల వివరాలను ప్రత్యేకించిన మొబైల్ అప్లికేషన్‌లో అప్లోడ్ చేయలన్నారు. పాడి గేదెల డైరీ యూనిట్‌లకు సంబంధించి లబ్ధిదారుల నుంచి కన్సెంట్ తీసుకుని యూనిట్‌ల గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులను చైతన్యం చేసి నిర్దేశించిన లక్ష్యం మించి ఆయిల్ పామ్ పంటలను సాగు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్దీకరణ పథకం (పిఎంఎఫ్ఎంఈ) యూనిట్‌ల గ్రౌండింగ్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ పథకంగా బాగంగా లక్ష్యానికి అనుగుణంగా గ్రౌండింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జడ్పీ సిఈఓ గౌతంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వినోద్ కుమార్, డిపిఓ రవీందర్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఉపేందర్ రావు, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు క్యాలెండర్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ సీనియర్ నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థకు చెందిన కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ నూతన సంవత్సర క్యాలెండర్‌లు పంపిణీ చేశారు. గురువారం ఉదయం గోదావరిఖనిలోని 11వ బొగ్గు గనిపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సారి అసెంబ్లీ ఎన్నికలలో తనకు పోటీ చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తనవంతు ప్రయత్నం తాను చేస్తున్నానని ఆయన తెలపడంతో తనకు పార్టీ సీనియారిటీని గుర్తిస్తే కార్మికులు తమవంతు సహకారం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గనిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 11వ ఇంక్లయిన్ కార్మికులు వారి సమస్యలను పాత రోడ్డు మాకు చాలా దగ్గరగా ఉండేది కానీ ఇప్పుడు జనగామ నుంచి 11ఎ వరకు దాదాపు 10 నుంచి 15 కిలోమీటర్లు ఎక్కువ ఉందని, ఈసమస్యను రామగుండంలోని చాలా మంది నాయకుల దృష్టికి తీసుకు వెళ్లిన ఇంత వరకు ఈ సమస్య పరిష్కారం చేయలేదని, రాబోయే ఎన్నికల్లో ఎల్లయ్యకు కార్మికులు తోడు నీడగా ఉండి వారిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని కార్మికులు వారితో అన్నారు. వారు కూడా కార్మికులు పట్ల ఇలాంటి సమస్యలకైనా నీకు వెన్నంటే ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం కార్మికులకు నూతన క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకన్న, తిరుపతి, మధు తదితరులున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అండ్ ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, జెడ్పి వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాడ కొండల్‌రెడ్డి, సర్పంచులు చిలుముల సౌమ్య, లక్ష్మణ్, విజయే ందర్‌రెడ్డి, ఐలయ్య, కావేరి భూమేష్, వేణుమాధవ్‌రావు, కొండయ్య రాజా, స్వప్న కుమార్, ఎంపీటీసీలు, ప్రేమలత కమలాకర్‌రెడ్డి, తూడి లక్ష్మీ మురళి, విజయ్‌కుమార్, ఇరుగురాల సావిత్రమ్మ(తిరుపతి), ఉపసర్పంచ్ సిద్ధి కోమలత కొమురయ్య, అనిల్, వార్డు సభ్యులు లత తదితరులు పాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 4వ తేదీ శనివారం రాత్రి 9.30 గంటలకు రుద్రవరం సంకెపల్లి క్యాంపులో రేవంత్‌రెడ్డి బసచేస్తారని, 5వ తేదీ ఆదివారం ఉదయం రాజన్నను దర్శించుకుంటారన్నారు. అనంతరం 9.30గంటలకు కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ ప్రాజెక్టు సందర్శన, 12.30గంటలకు తిరిగి రుద్రవరం క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారన్నారు. సాయంత్రం 4.30గంటలకు రుద్రవరం- సంకెపల్లి నుండి పాదయాత్ర చేస్తారని తెలిపారు. అనుపురం, నాంపల్లి, కొడుముంజ, శాభాష్‌పల్లి మీదకు చింతల్‌ఠాణా మీదుగా బస్సు డిపో నుండి రెడ్డిపల్లె, తిప్పాపూర్ బస్టాండ్, రాజన్న గుడి పాత ఆంధ్రాబ్యాంకు వరకు 7 నుండి 5 కిలోమీటర్ల పాదయాత్ర కార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు. ఇట్టి పాదయాత్రలో కుల సంఘాల పెద్దలు, యువత, మహిళా సంఘాల వారు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉరివేసుకొని యువతి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కామీడీ చైతన్య (23) గురువారం మధ్యాహ్నం ఉరివేసుకొని మృతి చెందినట్లు కాల్వశ్రీరాంపూర్ ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కామీడీ చైతన్య కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ మందులు వాడు తుందని గురువారం ప్రొద్దున కడుపు నొప్పి రావడంతో తల్లిదం డ్రులకు తెలుపగా వ్యవసాయ పనులు అయ్యాక ఆసుపత్రికి తీసుకుపోతామని చెప్పి వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురై మధ్యాహ్నం ఇంట్లో చున్నితో ఉరిచేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు తండ్రి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇసుక మాఫియపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

రామడుగు ప్రభాతవార్త:




రాత్రి పగలు తేడా లేకుండా వన్నారం గ్రామ వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియపై చర్యలు తీసుకోవాలంటూ వన్నారం గ్రామ సర్పంచ్ జాడి లక్ష్మి రాజమల్లు గురువారం కరీంనగర్ జిల్లా మానవ హక్కుల కమిషన్ జిల్లా చైర్మెన్‌కు ఫిర్యాదు చేశారు. కొద్ది రోజుల నుండి వన్నారం గ్రామంలో రాత్రిపూట ట్రాక్టర్‌లకు నెంబర్ ప్లేటు లేకుండా అక్రమంగా వందల ట్రిప్పుల ఇసుక తరలిస్తున్నాయని వాటినిఅడ్డుకునే ప్రయత్నం చేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు ఇసుక రవాణా ట్రాక్టర్లను అరికట్టడంలో విఫలమయ్యారని దీంతో ఇసుక బకాసురులు అడ్డు అదుపులేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఇసుకను దూర ప్రాంతాలకు తరలిస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుకమాఫియాపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జాడి లక్ష్మి రాజమల్లు కోరారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి విద్యుత్ కార్మికుల నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

రాష్ట్ర జెఎసి పిలుపుమేరకు మెట్‌పల్లి డివిజన్ ప్రాంగణంలో విద్యుత్ ఉద్యోగ కార్మికులు పెద్ద మొత్తంలో డిమాండ్లతో భోజన విరామ సమయంలో గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల సర్కిల్ 1104 సెక్రటరి దేవరాజ్ మాట్లాడుతూ పిఆర్సి మొదలుకుని సుదీర్ఘ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కారించాలని పరిష్కరించని పక్షంలో ఉద్యమం ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. కాగా 24గం.ల నిరంతరం విద్యుత్ అందించడంలో విదు య్త్ ఉద్యోగుల పాత్ర గణనీయమని తెలుపుతూ పిఆర్సిని వెంటనే ప్రకటించాలని జెఎసికో కన్వీనర్ దురిశెట్టి మనోహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మల్లాపూర్ ఏడిఈ శ్రీనివాస్, విద్యుత్ ఉద్యోగ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని ఐఎఫ్‌టియు అధ్యక్షులు ఈ.నరేష్, పిఓడబ్ల్యూ అధ్యక్షురాలు కె.జ్యోతి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కె.ధర్మేందర్ డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ గురువారం గోదావరిఖనిలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో అధికారాన్ని చేపట్టి అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. రోజు రోజుకు మార్కెట్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, సామాన్య ప్రజలు ఏమీ కొనలేని పరిస్థితిలోకి నెట్టబడుతున్నారని అన్నారు. మళ్లీ వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపడాన్ని ఇప్పటికే ఒక పక్క నిత్యవసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వంట గ్యాస్ ధర పెరగడం వల్ల సామాన్య ప్రజలు మరింత ఇబ్బంది పడే పరిస్థితులున్నాయని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## మండల క్రిస్టియన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్





కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యం. మహేష్, ఉపాధ్యక్షులుగా ఎ.ఇమ్మానుయేలు రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇ.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా జి.జగ్గయ్య, కోశాధికారిగా రవీంధర్, ఎగ్జూక్యూటివ్ మెంబర్‌గా కె.గిద్యోను, కె.దేవయ్య, లీగల్ అడ్వైజర్‌గా ఎ.ఎజ్రా మల్లేశం, జి. ప్రవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పాస్టర్లు, ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి చొప్పదండి పట్టణానికి చెందిన కట్టెమిషన్ వ్యాపారి చీకట్ల లచ్చయ్య రాజేశ్వరిదంపతులు పెద్ద కుమారుడు శ్రీనివాస్ జ్ఞాపకర్థం ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 9న గురువారం రోజున నిర్ణయించమని అన్నారు. 6,7,8,9 రోజులలో శోభయాత్ర, హోమయజ్ఞం, చండీయాగం, ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ ప్రతిష్ట ఏర్పాట్లు జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయవిగ్రహ ప్రతిష్టాపన పనులు పర్యవేక్షించి తమవంతుగా మీ తరుపున స్నేహితులు గాని, బంధువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహాక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి, కటకం మహేష్, కొల్లూరి ఆనందం, గుర్రం మల్లారెడ్డి, చీకట్ల రాజశేఖర్, తొడుపునూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దౌర్భాగ్య ప్రభుత్వాన్ని మోడీ హయాంలోనే చూస్తున్నాం

**సామాన్య జనాన్ని ఇబ్బంది పెట్టి కజానా నింపుకునే**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టి కజానాను నింపుకునే దౌర్భాగ్య ప్రభుత్వాన్ని మోడీ హాయంలోనే చూస్తున్నామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తూ రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ వద్ద గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి ఎన్నికల అనంతరం గ్యాస్



ధరలు పెంచడం ఈ బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కేవలం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, త్వరలోనే నయవంచక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుప్ప కూలడం ఖాయమని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు బొంతల రాజేష్, గట్ల రమేష్, మహాంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ముస్తాఫా, గాదం విజయా, బొమ్మక రాజేష్, పాతపల్లి రవి, చుక్కల శ్రీను, పెండ్యాల మహేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, వీరబోయిన రవి యాదవ్, కుమారస్వామి, ఇండ్ల ఓదెలు, సత్యప్రసాద్, మాటేటి సతీష్, పంజా శ్రీనివాస్, నజీమోద్దిన్, కాబీర్, స్వప్న, జ్యోతి, తిప్పారపు శ్రీనివాస్, కౌటం సతీష్, ఎంచర్ల మహేష్, యాకుబ్, రహీం తదితరులున్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు శ్రీపాద రావు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ బిసి సెల్ రామగుండం కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం శ్రీపాద రావు 86వ జయంతిని గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా పని చేసి, ఆ పదవికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి, ఆయన చిట్ట చివరి వరకు ప్రజా సేవలో నిమగ్నమై చివరకు ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానాయకుడు శ్రీపాద రావు అని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు బొంతల రాజేష్, గట్ల రమేష్, మహాంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ముస్తాఫా, గాదం విజయా, బొమ్మక రాజేష్, పాతపల్లి రవి, చుక్కల శ్రీను, పెండ్యాల మహేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, వీరబోయిన రవి యాదవ్, కుమారస్వామి, ఇండ్ల ఓదెలు, సత్యప్రసాద్, మాటేటి సతీష్, పంజా శ్రీనివాస్, నజీమోద్దిన్, కాబీర్, స్వప్న, జ్యోతి, తిప్పారపు శ్రీనివాస్, కౌటం సతీష్, ఎంచర్ల మహేష్, యాకుబ్, రహీం తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని ఆర్టీసీ బస్టాంట్‌లో స్థానిక సాహితీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యురాలు దీప్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణీకుల దాహార్తిని తీర్చడానికై చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాని ప్రజలు, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన వైద్యురాలు దీప్తిరెడ్డిని డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల చట్టాలపై అవగాహన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మహిళ దినోత్సవాల వారోత్సవాలు మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ పంచాయతీ అవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల చట్టాలపై, బాల్య వివాహాలపై, దత్తతపై పౌష్టికాహార ప్రముఖ్యతపై మహిళలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సమీంసుల్తాన, కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడి టీచర్లు, శోభరాణి, వరలక్ష్మి, స్వప్న, సి, ఎలు శివరాణి, లత, మహిళలు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన ఎంపీపీ

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



కోరుట్ల సిఐగా భాధ్యతలుగా స్వీరించిన సిఐ ప్రవీణ్‌ను కలిసి ఎంపీపీ తోట నారాయణ పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు, ఈకార్యక్ర మంలో సర్పంచ్ చెప్యాల నర్సయ్య, దుంపల నర్సు రాజయ్య, ఎంపీటీసీ గడిగొప్పుల మాధురిగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగిళ్ళల సురేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## సీఐ ప్రవీణ్‌కు సన్మానం

*కోరుట్ల, ప్రభాతవార్త*



కోరుట్ల సీఐగా బదిలీపై వచ్చిన సీఐ ఎం.ప్రవీణ్‌ను ఎంపీపీ తోట నారాయణ సన్మానించారు. ఈ సందర భంగా సీఐ ప్రవీణ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్‌గౌడ్, సర్పంచ్‌లు నర్సయ్య, నర్సురాజనర్సయ్య, ఎంపీటీసీ గడికొప్పుల మాధురిగోపాల్, నాయకులు అంజయ్య పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## ఓబి కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సిపిఐఎంఎల్ ప్రజా పంథా సంపూర్ణ మద్ధతు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి రామగుండం రీజియన్‌లోని ఓబి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, హక్కుల సాధనకై జెఏసి ఆధ్వర్యంలో మార్చి 6 నుంచి తలపెట్టిన సమ్మెకు సిపిఐఎంఎల్ ప్రజా పంథా పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుందని పార్టీ జిల్లా కన్వీనర్ గుజ్జుల సత్యనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్చి 6 నుంచి జరుగబోయే సమ్మె సింగరేణి యాజమాన్యంకు, ఓబి యాజమాన్యాలకు, వారికి అండగా ఉంటున్న ప్రభుత్వానికి ఒక చెంప పెట్టుగా నిలవాలని అన్నారు. తమ హక్కులు, వేతనాల సాధన కోసం జరుగబోయే సమ్మెను ఐక్యంగా కాంట్రాక్టు కార్మికులు కొనసాగించాలని, సమ్మె సిపిఐఎంఎల్ ప్రజా పంథా సంపూర్ణ మద్ధతు ప్రకటించడంతోపాటు ప్రత్యక్ష పోరాటాల్లో సైతం పాల్గొంటుందని తెలిపారు. సమావేశంలో నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, పెండ్యాల రమేష్ తదితరులున్నారు.

## శ్రీచైతన్య కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారిన కార్పోరేట్ శ్రీచైతన్య కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ శ్రీచైతన్య కళాశాలలు ఆత్మహత్యలను ప్రేరేపించేలా ఉన్నాయి, ఈ తీరుతో ఎంతో మంది విద్యార్థులు బలైపోతున్నారన్నారు. కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు శివ, సాయికుమార్, వినయ్, మణిదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో ముందుకు రావాలి

*కథలాపూర్, ప్రభాతవార్త*



నేటి సమాజంలో యువత క్రీడల్లో ముందుకు రావాలని బీజేపీ వేములవాడ నియోజ కవర్గ నాయ కులు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని భూషన్‌రావుపేట్ గ్రామానికి చెందిన యువకులకు క్రికెట్ బ్యాట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత జాతీయత వాదం వైపు నడిపించాలని గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని యువకులని ప్రోత్సహించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్మాల వినోద్‌రెడ్డి, మహేష్, సాయి, ప్రణీత్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఇంటింటా సీనియర్ సిటిజన్స్ కార్డుల పంపిణీ

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 60 ఏళ్లపై బడిన వయోవృద్ధుల (సీనియర్ సిటిజన్స్)కు జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ద్వారా సిఫార్సు చేయబడిన,జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ వారిచే జారీ చేయబడిన గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ప్రకాష్,హన్మంతరెడ్డి,బొల్లం విజయ్,ఎండి యాకూబ్ తదితరులు జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఇంటింటా తిరుగుతూ సీనియర్ సిటిజన్స్‌కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేశారు. గుర్తింపు కార్డులు తమ అసోసియేషన్ను సంప్రదిస్తే ఉచితంగా అందజేస్తామని, ఈ కార్డుతో విమాన ప్రయాణంలో రాయితీ,దేవాలయాల్లో ప్రత్యేక ఖ్యూలైన్,తదితర రాయితీలు పొందవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రతినిధులు పి.అశోక్‌రావు, బొబ్బాటి కరుణ,బి. రాజేశ్వర్, పబ్బా శివానందం, రాజ్‌మో హన్, సైఫోద్దిన్, విట్టల్, గంగారెడ్డి, గంగాధర్,ఉప్పుగళ్ల మురళీధర్, మనోహార్ రావు, మధు సూధన రావు,రాజ్‌గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా జీకూరి శ్రీహరి నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిసి ముఖ్యనాయకుల సమావేశం ఎంపి ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామా నికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన జీకూరి శ్రీహరి ముదిరాజ్ కుల సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరించినందుకు,ముదిరాజ్ కుల సంఘాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు,కుల అభివృద్ధికి పాటుపడి నందుకు, వివిధ బిసి సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందుకు గాను జీకూరి శ్రీహరిని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా నియమించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు జీకూరి శ్రీహరిని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షునిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ వీరిని నియమించారు. వీరి నియామకం తేది 2023 మార్చి 02 నుండి అమలులోకి వస్తుందని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ తెలియజేశారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీపీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు వేగ వంతమ వుతున్నాయని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. గురువారం అబ్బాపూర్ గ్రామంలో 20 లక్షల ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించ నున్న సీసీ రోడ్లు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లేశంతో పాటు ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు, పలువురు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా రైతు భీమా పథకం

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

రైతుల కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుభీమా పథకం ప్రవేశపెట్టారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రైతు చనిపోయిన పది రోజుల్లోనే వారి ప్రొసిడింగ్స్ జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుభీమా పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన తిప్పరవేని నర్సవ్వ,తైదల అంజయ్య అనే రైతులు అనారోగ్యంతో చనిపోగా, వారి కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్



రూ.5 లక్షల విలువ గల రైతుభీమా ప్రొసిడింగ్‌ను అందించారు. రైతుల బాగోగులు గురించి ఆలోచించేంది దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్‌అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వమే రైతులకు భీమా ప్రీమియం చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసితో ఒప్పందం చేసుకొని సంవత్సరానికి దాదాపుగా మూడు వేల కోట్ల రూపాయలు రైతుల తరపున భీమా ప్రీమియం కడు తుందని వివరించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పద్మ మల్లేష్‌యాదవ్, ఎంపిపి స్వర్ణలత, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణరావు, సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగ రావు, గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు బస్సుల సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

### జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ వెంకట నర్సప్ప

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ధర్మపురి బ్రహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం 10 అదనపు బస్సులను ఏర్పాటు చేశామని జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప గురువారం విలేకరులకు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ కోరారు. ఇప్పటి వరకు జగిత్యాల నుంచి ధర్మపురి 22 బస్సులను నడిపామని,బ్రహోత్సవాల సందర్భంగా మరో 10 అదనపు బస్సులను కేటాయించినట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప వెల్లడించారు.

## సిలిండర్ పెంపుపై ఎమ్మెల్యే నిరసన

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పూడూర్ రహదారిపై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధర్నా జరిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సిలిండర్ ధర ఎంత ఉందో,ఇప్పుడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంత పెంచిందో ప్రజలు గమనించాలని అన్నారు. పదకొండు వందలకు పైగా సిలిండర్ ధరను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానిదేనని,సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం పేద ప్రజల దగ్గర దోచి పెద్దలకు పంచుతున్నారని, కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ,నిర్మలా సీతారామన్ గ్యాస్ ధరల పెంపుపై స్పందించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది కవిత,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణరావు,ఎంపిపి స్వర్ణలత,సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగారావు, బండ రవీంధర్‌రెడ్డి, గ్రామాల సర్పంచుల పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి వ్యక్తులకు వస్తువుల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఫైలేరియా,బోదకాలు వ్యాధితో బాధపడుతున్న వారి కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మగ్గు,బకెట్ స్టూలు, టబ్బు, వస్తువులను వైద్యాధికారి సంపత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌ను కలిసిన సెల్ పాయింట్ నూతన కార్యవర్గం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల సెల్ పాయింట్ ఓనర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ తరపున జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వరసగా మూడవసారి అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఉప్పుగండ్ల నరేంధర్‌రెడ్డిని కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి సంతోష్,అనుమల్ల ప్రవీణ్,భోగ సురేష్,షెహబాజ్,ఆడ్లగట్ల ప్రసాద్,కస్తూరి చంద్రశేఖర్,కొలపూరి కిరణ్,ఎలెక్కల దేవి కృష్ణ,కోటగిరి సురేంధర్,చెన్నూరి దామోదర్,పస్తం రవి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

### మహిళల హక్కులపై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మిపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మహిళల యొక్క హక్కుల గూర్చి,సఖి 181 మహిళ హెల్ప్‌లైన్,గృహహింస చట్టం 2005,బ్యాల వివాహాలు,ఆడపిల్లల అక్రమ రవాణ,పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు,శారీరకంగా మానసికంగా వేధించిన వారికి నిర్బయ చట్టం మహిళలపై అఘాయిత్యాల నిరోధక చట్టం గూర్చి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లక్కసత్తయ్య,ఉప సర్పంచ్ నర్సయ్య,ఎంపిటిసి లావణ్యజలపతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, పంచాయతీ కార్యదర్శి జీవన్,ఐకెపి సిఎ పూజిత,ఫీల్డ్ అసిస్టెంట్ సత్తవ్వ, అంగన్వాడీ టీచర్స్ స్వప్న,తిరుమల,ఆశ వర్కర్ లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ప్రభుత్వ స్థలాలు అక్రమించేందుకు కుట్ర

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లిలో ప్రభుత్వ స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని, జిల్లా నేత అధికారం అడ్డం పెట్టుకుని తన అనుచరులకు లీజుకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారాని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 8సంల. క్రితం మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని దొర తన నియంత పరిపాలనలో అప్పుల కుప్పగా మార్చి, ప్రభుత్వ స్థలాలను కార్యాలయాలను, భూములను అమ్మడానికి అలవాటు పడ్డ కెసిఆర్, ఆదే



ధోరణిలో మన కోరుట్ల నియోజకవర్గంలో కూడా ప్రభుత్వ స్థలాలు అయిన పాత మండల పరిషత్ కార్యాలయం స్థలం, మెట్‌పల్లి ఆర్టీసి బస్ డిపో స్థలంను అభివృద్ధి చేయాల్సింది పోయి, నిరుపయోగంగా ఉంది అనే సాకుతో ఒక జిల్లా స్థాయి నేత అన ఆధికారం అడ్డంపెట్టుకుని తన అనచరులు పేరు మీద మెట్‌పల్లి ఆర్టీసి డిపో స్థలంను, పాత మండల పరిషత్ కార్యాలయం స్థలాన్ని లీజుకు తీసు కునే ప్రయత్నం చేస్తున్నారాని విని కిడిగా ఉందన్నారు. కోసం కానీ లీజుకి ఇవ్వాల నుకుంటే ప్రజల సమక్షంలో టెండర్లు నిర్వహించి, అర్హులైన వారికి కేటా యించాలని అంతేకానీ ఆధికార బలంతో, తన అనుచరులున్న వారికి కేటాయించ కూడదని అదే జరిగితే కాంగ్రెస్ పక్షాన ప్రజలను చైతన్య పర ఇచి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంది మారుతి, పిడుగు తిరుపతిరెడ్డి, కొమ్ముల సంతోష్‌రెడ్డి, కోటగిరి చైతన్య, శివ, ఎండి జబ్బర్, తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు వైస్ ప్రిన్స్‌పాల్ నియమకం

రామగిరి,మార్చి02,ప్రభాతవార్త



మండలంలోని సెంటినరీకాలనీలో గల హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశా లకు నూతన వైస్ ప్రిన్స్‌పాల్‌గా నవీన్ కుమార్ నియమక మ య్యారు. వివరాల్లోకి వేళ్ళితే గతంలో ఇక్కడ వైస్ ప్రిన్స్‌పాల్ పని చేసిన ప్రభావతి ఇటీవలే హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని ద్రాక్ష పరిశోధన కేంద్రంకు బదిలీ అయ్యారు. ఈక్రమంలో అక్కడ విధులు నిర్వహి స్తున్న నవీన్ కుమార్ మండలం లోని సెంటినరీకాలనీలో గల హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన వైస్ ప్రిన్స్‌పాల్‌గా నియమకమయ్యారు. ఈక్రమంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా హార్టికల్చర్ కళాశాల బృందం ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

## ఈ నెల 13న కార్మిక సంఘాల సమావేశం

**- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణిలో 7వ సారి గుర్తింపు సంఘం ఎన్నికలను జరిపేందుకు ఈ నెల 13న తేదీని నిర్ణ యించేందుకు హైదరాబాద్‌లో ఆర్‌ఎల్‌సి కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాలతో కేంద్ర కార్మిక శాఖ సమావేశం ఏర్పాటు చేసిందని, ఎన్నికల రిటర్నింగ్ అధి కారిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీనివాస్‌ను కేంద్ర కార్మిక శాఖ నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎఐటియుసి చేసిన పోరాటంతో కేంద్ర కార్మిక శాఖ దిగి వచ్చి ఈ నెల 13న హైదరాబాద్‌లో అన్ని కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసిందని, సమావేశంలో ఎన్నికల తేదీని ప్రకటిస్తారని, ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సందడి ప్రారంభమైనట్లేనని ఆయన తెలిపారు.

## వీధి కుక్కల నుంచి రక్షించుకోవడంపై అవగాహన సదస్సు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధి కుక్కల నుండి రక్షించుకోవడం ఎలా అనే అంశంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 17వ వార్డులో ఆర్పిలు, అధ్యక్షులు, మహిళలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ వీధి కుక్కల నుండి రక్షించుకోవడం గొలుసులతో కట్టి ఉన్న లేదా ఫినిసింగ్ లోపల ఉన్న కుక్కకు దగ్గరగా నడవవద్దని తెలిపారు. ఏదైనా కుక్క అరుస్తూ మీ దగ్గరకు వస్తే కదలకుండా ఉండాలని పరిగెత్తితే వెంబడిస్తుందని, కుక్క పిల్లల దగ్గరకు వెళ్ళవద్దని కుక్క పిల్లల రక్షణ కోసం తల్లి కుక్క కరువ వచ్చని తెలిపారు. కుక్క కళ్ళల్లోకి సూటిగా చూడకండి అలా చేస్తే దానిని రెచ్చగొట్టినట్లే అని తెలిపారు. ఒకవేళ కుక్క కాటు వేస్తే నల్ల దగ్గరికి శుభ్రంగా 10నిమిషాలు కుక్క కాటు వేసిన దగ్గర వెళ్ళవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనుగందుల శ్రీనివాస్‌గౌడ్, ఇంచార్జి, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం, సీఈఒ గంగారం, జ్యోతి, అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి**

మానకొండూర్, ప్రభాతవార్త :



మహిళలు ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాన కొండూర్ మండల వైస్ ఎంపీపీ మధు సూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పచ్చునూరు గ్రామంలో క్రాంతి స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణకేంద్రాన్ని వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్మెట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని క్రాంతి స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించి న ఫౌండేషన్ చైర్మన్ ఆరెపల్లి క్రాంతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూసార శ్రీవాణి, చిలగాని ఆంజనేయులు, శంకరయ్య, రాజేశం, రవి, గూడూరి అంజయ్య, రాజ్‌కుమార్, శిక్షకులు వడ్లూరి తిరుమల, మహిళలు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లించండి

**-బ్యాంక్ మేనేజర్ గాంధీ నాయక్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



కెడిసిసి బ్యాంక్ ద్వారా సహకార సొసైటీ ద్వారా తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లించాలని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ గాంధీ నాయక్ కోరారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో ఇబ్రహీంపట్నం శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవిలపూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా, సొసైటీల ద్వారా తీసుకున్న స్వల్పకాలిక ,దీర్ఘకాలిక ఋణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఋణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. బ్యాంక్ ద్వారా డిపాజిట్లపై అత్యధిక వడ్డీ 7.75శాతం వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ లో లాకర్ సౌకర్యం గోల్డ్ లోన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. పిఎంజెజెబిఐ స్కీం ద్వారా రూ.436తో రూ.2లక్షల జీవిత భీమా లభిస్తుందని పిఎంఎస్‌బివై స్కీం ద్వారా రూ.20తో రూ.2లక్షల ప్రమాద భీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సూపర్‌వైజర్ మారుతి కుమార్, బ్యాంక్ సిబ్బంది సహకార సంఘం డైరెక్టర్, గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయకులు దేశెట్టి జీవానందం, గ్రామ కో ఆప్షన్ సభ్యులు దేవన్న, నడ్పి మల్లయ్య, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదిరలో వైభవంగా శ్రీ సుదర్శన హోమం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని వేదిర గ్రామంలో గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వ కార్యక్రమంలో భాగంగా వేదపండితులు సుమంత్ ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన మహా హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో 5 హోమ గుండాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలతో పాటు హోమ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మెన్ చెన్నమనేని రాజేందర్‌రావు, మాజీ ఎంపిపి వంచ సుదర్శన్ రెడ్డి, కళ్యాణనిర్వహకులు వంచ సుమలత, ఉపేందర్ రెడ్డిలతో పాటుగా భక్తులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకో

**-బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపునకు నిరసనగా నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా, రాస్తా రోకొను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపాలిటిలలో శుక్రవారం ఉదయం కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచినందుకు అట్టి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని మండలాల, మున్సిపాలిటిల ప్రజలు, మహిళ సంఘ సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్‌ఎస్ అనుబంధ కమిటీల కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## చెత్త చెదారంను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు

**-మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

చెత్త చెదారంను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలోని బీఫ్ మార్కెట్‌లో మున్సిపల్ కమీషనర్ పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ మురికి కాలువలలో పెండ గడ్డి ఉండడాన్ని గమనించి డ్రైనేజిలలో చెత్తచెదారంను, గడ్డిపెండ పారవేసినచో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో ప్రజలు మోడీని గద్దె దించడం ఖాయం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

### మానకొండూర్‌లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం నిరసన

మానకొండూర్, ప్రభాతవార్త



: నిత్యవసర సరుకులు, గ్యాస్ ధర పెంచుతూ పేద ప్రజల నడ్డివిరుస్తుందని, పెంచిన ధరలను తగ్గించకపోతే రాబోయే రోజుల్లో మోడీని గద్దె దించడం ఖాయమని రాష్ట్ర సాంస్కృతిక సారథిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ వద్ద కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిరసన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ పేదలను కొట్టి పెద్దలకు వేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించడం బీజేపీకి పరి పాటిగా మారిందని దుయ్యబట్టారు. దేశప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. నరేంద్రమోడీ పాలనలో ప్రజలు గోసపడుతున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీనివా స్‌రెడ్డి, ఎంపీటీసీలు పిట్టల కవిత మధు, యుండింటి సులోచన శ్యాంసన్, నాయకులు నల్ల గోవిం దారెడ్డి, గోపు రవీందర్‌రెడ్డి, అడప శ్రీనివాస్, బోట్ల కిషన్, యాదగిరి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, సిరిశెట్టి రాజేందర్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కిరణ్, ఎడ్ల సతీష్, వీర్ల దిలీప్, బొల్లం శ్రీనివాస్, రామంచ గోపాల్‌రెడ్డి, రేణుక, నిర్మల, నెల్లి శంకర్, గడ్డి గణేష్, ఎండి గౌస్‌పాషా, హైమత్‌హలీ, పడాల సతీష్‌గౌడ్, రామగిరి ఆంజనే యులు, పార్నంది కిషన్, ప్రవీణ్, రత్నం, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

కరీంనగర్, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా శాధిఖానలో గురువారం పదవ తరగతి ఉర్దూ మీడియం చదువుతున్న బాలబాలికలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇప్పటినుండే పక్కా ప్రణాళికతో చదువుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, ఇస్తియాక్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, దండబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## - అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాలని అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మెనేజింగ్ డైరెక్టర్ పిల్లి వేడుకున్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ప్రత్యేక్ష పర్యవేక్షణలో గోదా సమేత శ్రీస్వామి ఆలయ తృతీయ పుష్కర ఉత్స వాల్లో ప్రత్యేక పూజలు జరుగగా వారు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరినీ చల్లంగా చూడాలని స్వామివారిని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. కార్యక్రమంలో జి.ంతసక్షష్, సురినేని కిషన్, దొమ్మటి తిరుపతి, గుర్రాల సురేష్, పి.వెంకన్న, కె.సదానందం, మబ్బు విజయ్ ఉమార్, కె.రాజా, జి.కిరణ్, ఐ.ప్రవీణ్ తదితరులున్నారు.

# ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



ఇస్కాన్, జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్యూ ఒలంపియాడ్ పరీక్ష, కరాటే పోటీలలో నగరంలోని భగత్‌నగర్‌లో గల ఆర్విన్ ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ఛైర్మన్ బి.రమణరావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. వాల్యూ ఒలంపియాడ్‌లో 7వ తరగతి విద్యార్థిని ఎం.అక్షత జిల్లా స్థాయి బహుమతి, పాఠశాల స్థాయిలో మొదటి బహుమతిని గెలుపొందగా జిల్లా స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీలలో 4వ తరగతికి చెందిన కె.సాధ్విత బంగారు పతకం, 3వ తరగతికి చెందిన జి.ఆరుష్ కాంస్య పతకాన్ని సాధించారని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఛైర్మన్ రమణరావుతో పాటు పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని స్థానిక చౌరస్తా వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్నాయక దామోదర్‌రావు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు.

**సిలిండర్ ధరపెంపుపై కాంగ్రెస్ నిరసన**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచడంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌రహదారిపై రాస్తారోకో చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలను నియంత్రిండంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్, పన్నాల రాములు, రాజలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అవర్ హెల్పర్స్ యాక్టివిటీ పై విద్యార్థులకు అవగాహన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో అవర్ హెల్పర్స్‌పై విద్యార్థులకు అవగాహప సదస్సు గురువారం నిర్వహించారు. సమాజంలో అవర్ హెల్పర్స్ అనగా టీచర్,డాక్టర్స్,ఇంజనీర్స్, లాయర్స్,పోలీస్, ఆర్మీ, పోస్టుమాన్,ఇంజనీర్,వివిధ హోదలో ఉన్న వ్యక్తులు ఏవిధంగా సహాయం చేయడం ప్రాక్టికల్‌గా వివరించారు. వివిధ వేషదారణలతో విద్యార్థులు అలురించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సమాజంలో విషయలపై అవగాహన కల్గియుండే కార్యక్రమాలను నిర్వహించుకొవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# లక్ష్మాజిపల్లెలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం లక్ష్మాజిపల్లె గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అంతం ఎల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 135 మందికి పరీక్షలు నిర్వహించి 36 మందికి అద్దాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం వారం రోజల పాటు కొనసాగుతుందని కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి అరెల్లి జోత్స్న, క్యాంప్ ఇన్‌చార్జ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్.శ్రీదేవి, హెల్త్ ఎద్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ అనిత, హెల్త్ అసిస్టెంట్ వి.దామోదర్, పంచాయితి సెక్రటరి తారకరామారావు, ఆప్టోమెస్టిస్ట్ రష్మిత, డీఈఓ రామ నాథమ్, ఏన్ఎమ్‌లు ఉమ, అరుణ, ఆశాలు ఎలేంద్ర, ఉమ, పాలకమండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

రామడుగు ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో గురువారం విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన పలువురు తెలిపిన వివరాల మేరకు బుర్ర వీరయ్య గౌడ్ (75) వృత్తి పనిలో బాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో తాటిచెట్టు పై నుంచి మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే లోపే మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. అంజయ్య తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం

**- ఈ నెల 5న కళ్యాణం - 7న రథోత్సవం**





**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆరు రోజుల పాటు అధ్యయన బ్రహ్మోత్స వాలు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్స వాల కార్యక్రమానికి గ్రామపంచాయతీ- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం అధ్యయన బ్రహ్మోత్స వాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం బ్రహ్మోత్స వాల ప్రారంభోత్స వంలో భాగంగా నిత్యారాధన, ద్రావిడ వేదపారాయణం, తీర్థ ప్రసాదాల కార్యక్రమం, మూడవ తేదీన ఉదయం 5 గంటలకు స్వామివారి మేలుకొలుపు, నిత్యారాధన, సాయంత్రం అధ్యాయణంలు, నాలుగవ తేదీ ఉదయం స్వామివారిని మేలుకొలుపు, నిత్యారాధన, రక్షాబంధనం, అంకురారోహణం, బేరి తాండవం, హోమం, తీర్థప్రసాదాలు, 5వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. 6వ తేదీన ఆలయంలో సుదర్శన హోమం, చేతుస్థానర్చన, పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు, 7వ తేదీన శుక్రవారం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆలయాన్ని రంగులతో, విద్యుత్ లైట్లతో ముస్తాబు చేశారు. కళ్యాణానికి విచ్చేసే భక్తులకు అన్నదానం, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బ్రహ్మోత్స వాలకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యులు, సర్పంచ్ న్యాత విజయ జార్జి, ఆలయ చైర్మన్ కటం మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# శ్రీ చైతన్యలో జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ శోధ - 2K23 ప్రారంభం





**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల మార్చి 2,3,4 మూడు రోజుల ఫెస్ట్‌ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, ముఖ్య అతిథిగా డిఆర్‌డిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ బి. శివదయాల్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ జ్యోతి ప్రజ్వలనలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రసాద రాజు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త డాక్టర్ బి. శివ దయాల్ రావు మాట్లాడుతూ.... అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు ఈ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అనేది పునాదిగా ఉంటుందని తెలిపారు. డిఆర్‌డిఎల్‌లో శాస్త్రవేత్తలు రూపొందించుచున్న రక్షణ రంగానికి సంబంధించిన పరికరాలు, యుద్ధ రంగంలో ఉపయోగించబడే అతివేగంగా ప్రయాణం చేసే మిస్సైల్స్, అగ్ని పృథ్వీ, ఆకాష్, నాగ్, డిఆర్‌డిఎల్ వారు రూపొందించి దేశ రక్షణకు ఎంతో తోడ్పడుతున్నారు. యుద్ధ రంగంలో ఉపయోగించే ఆడ్వాన్స్ టెక్నాలజికి సంబంధించిన క్షిపణీలు, ఇతర పరికరాలు రూపొందించడంలో ఉన్న నూతన సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఈ టెక్నికల్ ఫెస్ట్ ను ఏర్పాటు చేయడంలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు మూడు రోజుల కృషి అయినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇలాంటి సదస్సుల వల్ల విద్యార్థులు విజ్ఞానాన్ని ఒకరు నుండి మరోకరికి పంచుకొనుటకు వీలు కలుగుతుందని తెలిపారు.

# ఉనికిని కాపాడుకోవడం కోసమే ఈటలపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీవి దివాలకోరు రాజకీయాలని కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. గురువారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... రోజు రోజుకు దేశ వ్యాప్తంగా కనుమరుగువుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కూడా పూర్తిగా కనుమరుగైందని అన్నారు. ఉనికిని కాపాడుకోవడం కోసమే రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నడని, ఈ పాదయాత్రకు బిఆర్ఎస్ పార్టీ వెనుక నుండి మద్ధతిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో రోజురోజుకు భారతీయ జనతా పార్టీ ప్రజల మద్ధతు కూడగడ్తు టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదగడంతో బిజెపిని నేరుగా ఎదురుకోలేక కేసీఆర్ రేవంత్ రెడ్డికి సహకరిస్తున్నాడని ఆరోపించారు.రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు ఒకటవడం ఖాయం అని, అది పాదయాత్రలో స్పష్టమైందని తెలిపారు. పాదయాత్రలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ అనేక అసత్యపు ఆరోపణలు చేసి ప్రజలలో చులకన అయిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఈటల రాజేందర్ పై మాట్లాడడానికే ప్రాధాన్యత ఇచ్చారని, దీనిని బట్టి కాంగ్రెస్ నైజం బయటపడిందని ఆయన ఆరోపించారు. ఈటలపై విమర్శలు చేయడం అంటే ఆకాశం మీద ఉమ్మ వేసినట్లు ఉంటుందని కాంగ్రెస్ నాయకులు గుర్తించుకోవాలని చురకంటించారు. పేదల భూములు గుంజుకుని ఈటల రాజేందర్ ఒంటిమామిడిలో హస్పటల్ కట్టినాడని కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.కొంతమంది పార్ట్‌నర్‌లతో కలిసి హస్పటల్ నిర్మించి అందులో వేలాది మంది హుజురాబాద్ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ పేద ప్రజలకు సేవ చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్ళు ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డిది చార్జిషీట్ల రాజకీయం అని, ఈటల రాజేందర్ ది క్లీన్ చీట్ రాజకీయమని అన్నారు. ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల పైన ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. లేనట్లయితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, ఎండి. షఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు బిజెపి బంపర్ ఆఫర్

**- సామాన్యుడికి గుదిబండలా మారిన గ్యాస్ బండ**

**- బిజెపికి అధికారమిస్తే పేద ప్రజలకు కట్టెలపోయే దిక్కు**

**- మహిళలు ఇప్పటికైనా జర మేల్కోండి - ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాలకు మహిళా దినోత్స వం సందర్భంగా గ్యాస్ రేట్లు పెంచి మహిళలకు శుభవార్త తెలిపారని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి అన్నారు. మహిళా దినోత్స వ సందర్భంగా మహిళలకు ఏదైనా బహుమతి ఇస్తాడని ఎదురుచూస్తున్న సమయంలో ఊహించని విధంగా గ్యాస్ రేట్లు పెంచి గొప్పబహుమతి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇప్పుడు సుమారు 1200 రూపాయలకు చేసి పేద, మధ్య తరగతి ప్రజల కడుపు మీద కొడతుందని, రాష్ట్రం సంక్షేమ పథకాలు ఇస్తూ ప్రజలను కాపాడుతుంటే కేంద్రం మాత్రం విపరీతంగా పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజల నడ్డీ విరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మహిళలు కడుపు మంటతో కాదు.... గ్యాస్ మంటతో ఇబ్బంది పడే రోజులు వస్తాయని ఇప్పటికైనా ప్రజలు బిజెపి ప్రభుత్వం పెంచిన ధరలపై ఒక్కసారి పునరాలోచించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు సబ్సిడీ మహిళలకు వడ్డీ లేని రుణాలు వికలాంగులకు ఫించన్లు వృద్ధులకు పెన్షన్లు ఇస్తూ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంటే ఎక్కడ ప్రజలు సుఖపడతారని తమ ఆధీనంలో ఉన్న పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని ఆయన అన్నారు. తెల్లవారితే ఎంపి, ఎమ్మెల్యేలు ఇద్దరు అధికార పార్టీ మీద నిందలు వేయడం తప్ప ఏ ఒక్క రోజు కూడా ప్రజా సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎంపి,ఎమ్మెల్యేలు ఏమైనా నిధులు తెచ్చారా అని అన్నారు. వారు చేసేది ఎలా ధరలు పెంచడం పేదల పొట్ట కొట్టడం ఇది వారికి వెన్నతో పెట్టిన విద్య అని వారిని నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు బిజెపి చేస్తున్న పనులను ఒకసారి గమనించాలని, భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని, ఆయన ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు.

# గురుకుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా

**- మిషన్ భగీరథ నీటిని అందిస్తా**

**- విద్యార్థులకు సోలార్‌వాటర్ హీటర్ సౌకర్యం కల్పిస్తా**

**- విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలి**

**- కెసిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు**

**- ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**




చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల పక్క భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తానని శాసన సభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గురుకులంలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అధ్యక్షతన నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మిషన్ భగీరథ నీటిని తక్షణమే అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నానని అతిత్వరలో మిషన్ భగీరథ నీరు గురుకులానికి వస్తుందని అన్నారు. విద్యార్థులు చలికాలంలో చల్లిటి స్నానం చేయడం ఇబ్బందిగాఉంటుందని, సోలార్ వాటర్ హీటర్లను ఏర్పాటు చేస్తానని ఇప్పటికేవిద్యార్థులకు మాట ఇచ్చానని అన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి సత్వరం వాటర్ హీటర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గురుకులాలలో కార్పోరేట్ కుదీటుగావిద్యను అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కెసిఆర్ గురుకులాలను ఏర్పాటు చేసి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. విద్యారంగంలో రాణించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ 10 జిపిఎ తీసుకుని వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. గురుకుల విద్యార్థులు ఐపిఎస్ ఐఎస్ లాంటి ఎన్నో ఉన్నతఉద్యోగాలలో స్థిరపడి గురుకుల కీర్తి కెరాటాన్ని ఎగురవేస్తున్నారని అన్నారు. గురుకుల విద్యార్థుళు ఎవరెస్టు శిఖరాన్ని సైతం అదిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా మల్లన్నపల్లికి గ్రామానికి చెందిన గురుకుల విద్యార్థి వైద్య సీటు పొందడంతో ఆమేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌విద్యార్థుల మధ్య కూర్చోని విద్యార్థిగా మారిపోయి విద్యార్థులతో సంతోషంగా గడిపారు. విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆనందంతో పొంగిపోయారు. గురుకుల పేరెంట్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ మల్లారెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ జిల్ల కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ స్వరూప, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్‌పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, పేరెంట్స్ కమిటి సభ్యులు వెంకటేష్, విజయ, అజయ్‌కుమార్, సత్తయ్య, శంకర్, సంపత్, సదానందం, లచ్చయ్య, కె. శ్రీనివాస్, ప్రభాకర్, సుధాకర్, సంపత్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపైన విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఉండాలి

- విద్యార్థుల భవిష్యత్తుకోసం మరిన్ని విద్యాసంస్థలను తీసుకవస్తాం
- ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు




**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గంలో ఏవిధమైన ఉపయోగం ఉంది దాని ద్వార ఎవరికి మేలు జరుగుతుందో పూర్తిస్థాయిలో విద్యార్థులకు, యువతకు తెలిసే విధంగా వ్యాసరచనపోటీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా కాం గ్రెస్ నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. దివంగత స్పీకర్ శ్రీపాదరావు 86వ జయంతిని పురస్కరించుకుని గురువారం యువజనకా ంగ్రెస్ ఆద్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా విజేతలకు ఆయన క్యాంపు కార్యాలయంలో బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మంథని నియోజవర్గం ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇక్కడి ప్రజల మట్టికొట్టి భూములు తీసుకుని ఇసుక ఖనిజాలు, నీటిని ఇతర ప్రాంతాలకు తరించుకుపోతున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయకముందు మంథని నియోజకవర్గంలోని 30వేల ఎకరాలకు సాగునీటిని అందించే విధంగా చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని పక్కన పెట్టిందన్నారు. వెంటనే 30వేల ఎకరాలకు సాగునీటిని అందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని అదేవిదంగా దామెరకుంట, ఉప్పట్ల లిఫ్ట్‌ఇరిగేషన్స్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గం సరస్వతి నిలయంగా ఉండేదని ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు వేరేవిధంగా ఉన్నాయని తిరిగి సరస్వతి నిలయంగా మార్చే విధంగా విద్యార్థులు ముందుకు రావాలనా న్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో జూనియర్, కళాశాలలు, కస్తూ రి బా పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల, కృషివిజ్ఞన కేంద్రం, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గంలో మెడికల్ కళాశాలను, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసేవిధంగా తనవంతుగా తీవ్రస్థాయలో కృషిచేస్తామన్నారు. విద్యార్థులు గ్రూపు పరీక్షలకు సిద్దం కావటానికి తమవంతుగా పేదవిద్యార్థులకు అందుబాటులో ఉండేవిదంగా హైదరాబాద్‌లోన పిజెఆర్ కోచింగ్ సెంటర్‌ద్వారద్వార కోచింగ్ ఇప్పించటం జరిగిందన్నారు. వారికి అవసరమైన పుస్తకాలను కూడ ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. మంథని నియోజకవర్గంలోని విద్యార్థులకు ఇంగ్లీష్‌లో ఆనర్గళంగా మాట్లాడేవిదంగా దేశవిదేశాల్లో ఉద్యోగాలు సాదించే విధంగా వారికి నైపుణ్యత కల్గిన వారితో శిక్షణ ఇచ్చే విధంగా కార్యచరణ రూపొందించటం జరిగిందన్నారు. విద్యార్థులు ఉదో యగాలు సాధించి తల్లిదండ్రులకు అండగా నిలబడేవిధంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్బంగా గ్రూపుల పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అధ్యక్షత వహించగా బ్లాక్‌కాంగ్రెస్ అద య్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, శశిభూషణ్‌కాచే, ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్లు పెండ్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, మూల సరోజన, పోలు రజిత, పోలు శివ, మార్నాక నిహారిక, దొడ్డ బాలాజీ, మంథని సత్యం, గోటికార్ కిషన్, పేరవేన లింగయ్య, నూకల కమల్, బండ కిశోర్‌రెడ్డి, ఎరుకల ప్రవీణ్, ఆర్ల నాగరాజు, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ:** మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ ఆనారోగ్యంతో ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు చేయించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వార సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తులు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆయన అందించారు.

# పేద ప్రజలకు ఆపన్నహస్తం రెనే హాస్పిటల్

- 10 మందికి ఉచితంగా కీలు మార్పిడి శస్త్ర చికిత్స - డాక్టర్ బంగారి స్వామి



**కరీంనగర్, ప్రభాతవార్త :** రెనే హాస్పిటల్ పేద ప్రజలకు ఆపన్నహస్తంలాంటిదని రెనే హాస్పిటల్ ఛైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి అన్నారు. రెనే హాస్పిటల్, శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించనున్న ఉచిత మోకాలు కీలు మార్పిడి, ఆర్థోస్కోపి చికిత్స శిభిరానికి సంబంధించి లబ్ధిదారుల లక్కీ డ్రాను గురువారం కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్‌లో నిర్వహించి డ్రాలో ఎంపికైన వారి వివరాలను హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ హాజరై మాట్లాడారు. హాస్పిటల్‌లో పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఇటువంటి ఉచిత క్యాంపులు పేదవారి కోసం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ జనవరి 26, 27వ తేదీలలో జరిగిన ఉచిత వైద్య శిభిరానికి సుమారు 350 మంది హాజరై ఉచిత పరీక్షలు చేయించుకున్నారని పేర్కొన్నారు. అందులో నుండి పూర్తి అర్హత గల 40 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ నలభై మంది లబ్ధిదారుల్లో నుండి లక్కీ డ్రా ద్వారా కేవలం పది మంది పేషెంట్లను గురువారం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన వారికి సుమారు లక్షా ఎనభై వేల రూపాయల విలువగల మోకాలు కీలు మార్పిడితో పాటు ఆర్థోస్కోపి ఆపరేషన్‌ను పూర్తి ఉచితంగా చేయడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ లక్కీ డ్రాలో ఎంపికైన పది మంది పేషెంట్లకు ఈ నెల 26వ తేదీ నుంచి ఆపరేషన్లు పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా తన తల్లి స్వార్మకార్థం ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తూ పేదలకు సేవ చేస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీలైనంత ఎక్కువ మండికి ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ ఉచిత మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్‌లో నాణ్యమైన జాన్సన్ అండ్ జాన్సన్ డిప్యూ కంపెనీకి సంబంధించిన ఇంప్లాంట్ వాడుతామని తెలిపారు. 40 మందిలో పది మందికి మాత్రమే ఉచితంగా నిర్వహిస్తామని, మిగతా 30 మందికి కూడా అతి తక్కువ ఖర్చులో ఈ ఆపరేషన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రజిని ప్రియదర్శిని, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రచారి, డాక్టర్ దీక్షిత్ బొజ్జ, హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవి మల్లారెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావులతో పాటు హాస్పిటల్స్ సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలి

- బిజెపి పై నిప్పులు చెరిగిన మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ రసమయి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** గ్యాస్‌పై అధిక ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్న భారత ప్రధాన నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి ఆదేశాల మేరకు గురువారం మానకొండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు జరిగాయి. కరీంనగర్ కార్పొరేటర్ పరిధీలోని అల్గునూర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి రసమయి హజరై రోడ్డు పక్కన కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... పేదోళ్ళ కడుపులు కొడుతూ ఉన్నోళ్ళు కడుపులు నింపుతున్న మోడీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న, రాబోయే ఎన్నికల్లో బిజెపిని పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు.



# ఖగోళ వాస్తు శాస్త్ర సదస్సులో పాల్గొన్న కొత్త జయపాల్




**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లా, చౌకీ గ్రామంలో గల భృహస్పతి, శని దేవాలయంలో గురువారం జరిగిన ఖగోళ వాస్తు శాస్త్ర సదస్సులో మైత్రి గ్రూప్ ఆఫ్ ఛైర్మన్ కొత్త జైపాల్‌రెడ్డి పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కలిసి పాల్గొని వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఖగోళ వాస్తు శాస్త్ర ప్రముఖులు ప్రసంగించి వివిధ అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# తక్కువ ధరలకే విదేశాలకు ఎగుమతులు

- ఎక్స్‌పోర్టు వ్యాపారులకు మంచి అవకాశం - తక్కువ ధరలో త్వరగా డెలివరీ
- విదేశీ ఎగుమతుల కోసం ప్రత్యేక డాక్ ఘర్ నిర్యత్ కేంద్రం
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఇప్పటికే వివిధ సేవలను విస్తృత పర్చిన భారత తపాల శాఖ తాజాగా విదేశాలకు వస్తువులు,పార్సిల్స్ ఎగుమతి చేసే వ్యక్తులు,సంస్థలకు కూడా శుభవార్త చెప్పింది.తక్కువ ఖర్చుతో సులభ పద్దతిలో త్వరగా విదేశాలకు వస్తువులను పంపించేందుకు ప్రత్యేకంగా డాక్ ఘర్ నిర్యత్ కేంద్రాన్ని (డిఎన్కే) ఏర్పాటు చేసింది.ఈ మేరకు ఆ సేవల వివరాలపై కరీంనగర్ డివిజన్ పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు.భారత తపాల శాఖ విదేశాలకు వస్తువులు,తిను బండారాలు,మందులు,గిఫ్ట్ ఆర్టికల్స్,ఇతర సామాగ్రిని ఎక్స్‌పోర్ట్ (ఎగుమతి) చేసే సంస్థల కోసం ప్రత్యేకంగా డాక్ ఘర్ నిర్యత్ కేంద్రాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు.ఇంపోర్టు అండ్ ఎక్స్ పోర్టు లైసెన్స్ కష్టమర్ (ఐఇసీ) కోడ్ కలిగిన సంస్థలు ఈ డిఎన్కే ద్వారా సులభరీతిగా ఎటువంటి శ్రమ లేకుండా విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని,ఫ్రీ హోం పికప్ తో పాటు అతి తక్కువ ధరలో పార్సిల్ ప్యాకేజింగ్ యూనిట్ ద్వారా ప్రత్యేకంగా ప్యాక్ చేయడం కూడా జరుగుతుందని వివరించారు.ఎగుమతిదారులు వారి కార్యాలయంలోనే అన్ని వివరాలను వారికి అందించిన సాఫ్ట్‌వేర్‌లో డైరెక్ట్‌గా పోస్టాఫీస్ నిర్యత్ కేంద్రంలో ఎటువంటి ఆలస్యం లేకుండా అందించవచ్చని, తద్వారా వారికి కస్టమ్స్ చెకింగ్‌లో కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని, త్వరగా విదేశాలకు ఎగుమతి అవుతాయని తెలిపారు. ఇందుకోసం కరీంనగర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో డాక్ ఘర్ నిర్యత్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎక్స్పోర్ట్ వ్యాపారం చేసే సంస్థలు,విదేశాలకు వస్తువులు పంపించే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో కోరారు.

# గుండె జబ్బులపై అవగాహన

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** డివిజన్ ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 ఏరియా బేస్ వర్క్‌షాప్‌లో మొదటి బదిలీ ఉద్యోగులకు ఆరోగ్య అధికారిని డాక్టర్ పద్మ గుండె జబ్బులపై, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడి రామక్రిష్ణ, సంక్షేమాధికారి సురేందర్, ఫిట్ సెక్రటరీ రాజేశం, ఉద్యోగులున్నారు.



# పేద మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- ఎంపీపీ శరత్‌రావు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకైన వంటగ్యాస్ ధరను దినదినం పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని తక్షణమే వంటగ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎంపీపీ జనగామ శరత్‌రావు సమక్షంలో రోడ్డుపై వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిపై ముస్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద గ్యాస్ సిలీండర్ ధర పెంపును నిరసిస్తూ కట్టెల పొయ్యి మీద వంటావార్పు చేసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ ఉజ్వల యోజన పథకం పేరిట కోట్ల మంది పేద ప్రజలకు ఉచిత వంటగ్యాస్ సిలీండర్లు పంపిణీ చేశామని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువైన వంటగ్యాస్ ధరను పెంచి అదే పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని రానున్న రోజుల్లో సామాన్య ప్రజలు బీజేపీ పార్టీకి తగినబుద్ది చెబుతారని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేని పక్షంలో పేద ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**గరీబోళ్లకు అండగా నిలిచేది బిఆర్ఎస్ పార్టీ**

**- జడ్పీటీసీ గుండం నర్సయ్య**

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేకపోతే కార్యాచరణను రూపొందించి పేద మధ్యతరగతి ప్రజల పక్షాన నిలిచి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పోరాటం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహరెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొముము బాలయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మండల కోఆప్షన్ సభ్యులు షాదుల్ హుస్సేన్, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర ్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మహిళా నాయకు రాలు తదితరులు



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన



**చందుర్తి, ప్రభాతవార్త :**
మహిళా చట్టాలపై చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం బాలికలకు సఖి కేంద్రం, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు, మహిళా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రామాల్లోని ఆడపిల్లలకు, మహిళలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 181కు కాల్ చేయాలన్నారు. ఆడ పిల్లల సంరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఐసిడిఎస్ ఎసిడిపివో సుచరిత మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 1098 హెల్ప్‌లైన్ ద్వారా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ఇంకా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 155326 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. మహిళల చట్టాలు తదితర వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, మంజుల, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో శుక్రవారం, శనివారం రెండు రోజులు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఉంటుందని శుక్రవారం మండలంలోని పద్మనగర్ గ్రామానికి రాత్రి చేరుకుని బస చేస్తారని తెలిపారు. శనివారం రోజున తంగళపల్లి మండల కేంద్రం మీదుగా సిరిసిల్ల పాత బస్టాండ్‌లో గల నేతన్న విగ్రహం వద్దకు చేరుకొని అక్కడి బహిరంగ సభలో రైతాంగ సమస్యలపై, నేతన్న సమస్యపై, నిరుద్యోగుల సమస్యలపై ఈ ప్రాంతంలో జరుగుతున్న నిరంకుశ పాలన, దోపిడీ పాలనపై, పోడు భూముల అన్యాక్రాంతంపై ఈ చేతగాని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు నేత కార్మికులు, గీతా కాఇర్మకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ టేకు కలప పట్టివేత

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో మోత్కురావుపేట రహదారి అటవీ ప్రాంతంలో మైసమ్మగుట్ట ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలను గురువారం సాయంత్రం బీట్ ఆఫీసర్ బాలకృష్ణ పట్టుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అటవీ ప్రాంతంలో టేకు కలపను నరికి నిల్వ ఉంచగా అందిన సమాచారం మేరకు దాడి చేయగా పది టేకు దుంగలు లభ్యమైనట్లు వాటి విలువ 3000 వేల వరకు ఉంటుందని బీట్ ఆఫీసర్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా టేకు కలపను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# వంటగ్యాస్ సిలీండర్ ధర పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్...

**- రోడ్డుపై ధర్నా, మోదీ దిష్టిబొమ్మ దగ్ధం**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ తీరుకు నిరసనగా సిరిసిల్ల సిద్దిపేట రహదారిపై కట్టెల పొయ్యితో వంటచేస్తూ నిరసన తెలిపారు. మోదీ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోదీ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడగల మానస రాజు, జడ్పీటీసీ భర్త పూర్మాని లింగారెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల బిఆర ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ప్రతి తరగతికి ఒక టీచర్ వుంటేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, ప్రతి తరగతికి ఒక టీచర్ వుంటేనే నాణ్యమైన విద్య అందుతుందనే ఉద్దేశ్యంతో గత నెలలో కొత్తగా నియమించిన ప్రైవేట్ టీచర్‌కు నెలసరి వేతనమును గ్రామ సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దు శ్రీధర్, అంబేద్కర్ వాది గడ్డం శేషాద్రిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వస్తే 2023-24 సంవత్సరం విద్యా సంవత్సరంలో ఇంకో ఇద్దరు ప్రైవేటు టీచర్లను నియమించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం స్రవంతి భాస్కర్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ పొన్నాల కిషన్, ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపసర్పంచ్ పొన్నాల రాజేందర్, వార్డు మెంబర్ గందం కళ, బొద్దు దేవరాజు, పొన్నాల పోశయ్య, గందం రమేష్ పాల్గొన్నారు.

# వ్యక్తిదారుణ హత్య...

**- మృతుడు ఇందిరమ్మ కాలనీవాసిగా గుర్తింపు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన కొమిరె వాసు అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతుని భార్య కొమిరె నిర్మల తెలిపిన వివరాల ప్రకారం సారంపల్లి గ్రామ శివారులోని కొమురయ్యకుంట పెద్దమ్మ గుడి వద్ద మృతదేహం పడేసారని తెలిసి వెళ్లిచూసే సరికి తన భర్త చనిపోయి ఉన్నాడని, తన భర్త ను గౌరవ్వ అనే మహిళ హత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ తంగళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిర్మల ఫిర్యాదు మేరకు అనుమానితులపై క్రైమ్ నెంబర్ 58/2023 యు/ఎస్ 302, 201 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. మృతుడు గతంలో ఇందిరమ్మ కాలనీ సర్పంచ్‌గా పోటీచేసి ఓడిపోయాడు.

# దివంగత మాజీ స్పీకర్ శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయం

**- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు - ఘనంగా శ్రీపాద రావు 86వ జయంతి**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీపాద రావు 86వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి



అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాద రావు అణగారిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని చెప్పారు. శ్రీపాద రావు ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో తాను ముందుకు సాగుతున్నానని తెలిపారు. అజాత శత్రువు శ్రీపాద రావు అని అన్నారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ వైనాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను సంఘటితం చేసేందుకు వేదికలు

**- కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి రాజలింగం**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకు వచ్చే దిశగా రైతులను సంఘటితం చేయాలనే గొప్ప ఆలోచనతో రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ రైతు వేదికలను నిర్మిస్తున్నారని, రైతులను నిపుణులుగా తయారు చేసేందుకు ఈ వేదికలు దోహద పడుతాయని కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాసరి రాజలింగం అన్నారు. మండలంలోని నాగారం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవన నిర్మాణం పూర్తి కాగా, పెద్దపల్లి జడ్పి ఛైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో గురువారం ఆయన గ్రామ సర్పంచ్ కొమురయ్యతో కలిసి రైతు వేదికను సందర్శించి ప్రారంభోత్స వానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత ఎఈఓకి సూచించారు. ప్రతి రైతును రైతు వేదిక తరగతి గదిగా మార్చేందుకు ప్రభుత్వం రూపుదిద్దుతుందని అన్నారు. రైతుల కోసం దేశంలోని మరేతర రాష్ట్రంలోని లేని విధంగా అనేక కార్యక్రమాలను కెసిఆర్ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. దాదాపు 200 మంది రైతులు ఒకేసారి కూర్చునే విధంగా రైతు వేదికను తీర్చిదిద్దారని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు దేవీ లక్ష్మీనర్సయ్య, ఎఈవో, రైతు సమన్వయ సమితి సభ్యులున్నారు.

## కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజనం కార్మికుల ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికులు గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో కోడిగుడ్లను సరఫరా చేశామని, ప్రస్తుతం ధరలు పెరగడంతో విద్యార్థులకు కోడిగుడ్లను సరఫరా చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కోడిగుడ్డు ధర ఆరు రూపాయల నుంచి ఏడు రూపాయల వరకు ఉంటుందని, కానీ ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే కేటాయిస్తుండటంతో ఒక కోడి గుడ్డుపై రెండు రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై ప్రభుత్వ విద్య అధికారికి ఎన్ని మార్లు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కరించడం లేదని, దీంతో రాష్ట్ర కమిటీ సమావేశంలో తీరుకున్న నిర్ణయం మేరకు కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా చేసే వరకు నిలిపివేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాలు ఐదు, ఆరు నెలలకు ఒకసారి కూడా సరిగ్గా చెల్లించడం లేదని, అప్పు తెచ్చి మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను పెట్టే పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు లేరని, కావున ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## వంట గ్యాస్ ధరలు తగ్గించాలని బిఆర్ఎస్ నిరసన

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ మండల మహిళా విభాగం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ సిలిండర్ పక్కన పడేసి కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వంట గ్యాస్ ధరలను పెంచుతూ పోవడాన్ని వ్యతిరేకించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరీ, సర్పంచ్ నీలం సరిత, నాయకురాల్లు ఇటవేన కొమురమ్మ, గుర్రం కవిత, కొలిపాక లక్ష్మి, అసినా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిసి వైస్ ఛైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఇంతియాజ్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




గాయత్రి విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకలు పెద్దపల్లిలోని అమర్ నగర్ సిరి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవరుచుకోవాలని, విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలవాలని, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## గౌతేమేశ్వర దేవాలయం అభివృద్ధికి ఎన్నారైల చేయూత

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గోదావరితీరంలోని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం ముఖద్వారం, తలుపులు శిథిలమైనందున పునర్నిర్మానికి పట్టణానికి చెందిన ఎన్నారై దాతలు ముందుకు రావటం ఎంతో సంతోషం కలిగిస్తుందని దేవాలయం ఛైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్ అన్నారు. గురువారం దేవాలయం అభివృద్ధికి చేయూతనందించటానికి వచ్చిన ప్రకృతి ప్రేమికుడు జీవసాఫల్య అవార్డు గ్రహీత గట్టు కృష్ణమూర్తి రావటంతో ఆయనతో దేవాలయం అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాజమౌళిగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేవాలయంలోని ప్రధాన ద్వార తలుపులు, ధర్వాజాలు దాతల సహకారంతో తయారవుతున్నాయని ఆయన అన్నారు. గతంలో దాతల సహకారంతో దేవాలయం ముఖద్వారముకు రెండు ఉత్తరం వైపు, తూర్పు వైపు కమాన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి గాంచిన మంథనిలో దేవాలయాల అభివృద్ధి కొరకు ముందుకు వస్తున్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ దినోత్సవం సందర్భంగా పోటీలు

రామగిరి,మార్చి02, ప్రభాతవార్త

మహిళ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏఎల్‌పి పరిధిలోని సెంటినరీకాలనీ మహిళలకు సంస్థ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ గురువారం తెలిపారు. మార్చి8న మహిళ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ఏరియాలోని మహిళలకు నేడు రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రేపు మధ్యాహ్నం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు మార్చి8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దార్ ప్రకటనలో తెలిపారు.

## గ్యాస్ ధర పెంపుపై బిఆర్ఎస్ నేతల ధర్నా

రామడుగు ప్రభాతవార్త:



గ్యాస్ సిలెండర్ ధరను పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులకు నచ్చచెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్ మామిడి తిరుపతి, మార్కెట్ వైస్ ఛైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, కలిగేటి లక్ష్మణ్, ఎంపిటిసి పాపిరెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు ఏడవెల్లి మల్లేశం, యూత్ మండల అధ్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, లంక మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శనిగారపు అర్జున్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి మోయిజ్, డైరెక్టర్లు తిరుపతి గౌడ్, మోహన్‌రావు, పెంటి శంకర్, పెసరి రాజమౌళి, మధురెడ్డి, కిరణ్, రవి, రాగం లచ్చయ్య, భీమనాథుని శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెన్షన్ డబ్బులు అందించిన పోస్టుమెన్ ఇవ్వడం లేదు

-రెండు, మూడు నెలలుగా అందని పెన్షన్

-ఇబ్బందుల్లో పింఛన్‌దారులు

-పట్టించుకోని అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వృద్ధులు, వితంతువులకు, ఒంటరి మహిళ, వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ పథకం కొందరి వల్ల ఆ పథకం అబాసు పాలవుతుంది. దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వలేదు అన్న మారింది తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో. ఈ గ్రామంలో గత రెండు, మూడు నెలలుగా దాదాపు 50 మందికి పైగా పింఛన్ రావడం లేదు. దీంతో పింఛన్‌దారులు గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాకు 2000 రూపాయలు పెన్షన్ ప్రతినెలకు వేయడం ఎంతో ఆనందంగా ఉన్న గత రెండు, మూడు నెలల నుంచి మాకు పెన్షన్ రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ఎదుట మూడు రోజులు నుంచి కూర్చొని కూర్చొని కృంగిపోతున్నా మా గోడును ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గవర్నమెంట్ పెన్షన్ డబ్బులు వేసినప్పుడు మా పోస్టుమెన్ దగ్గర డబ్బులు తీసుకుంటాం. కానీ గత మూడు నెలల నుంచి ఏదో ఒక సాకు చెబుతూ పోస్టుమాన్ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి గ్రామ పంచాయతీ దగ్గరకు వచ్చి పింఛన్ తీసుకున్నప్పటికీ మమ్మల్ని ప్రతిసారి ఇలాగే సర్వర్ రావడం లేదని చెప్పి తిప్పంచుకుంటున్నారని వాపోయారు. మాలో కొంత మంది రెండు, మూడు నెలల నుంచి పెన్షన్ రావడం లేదు. మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోతే మళ్లీ డిలీట్ అవుతుందని ఎంత మొరపెట్టుకున్నా వినడం లేదని, ప్రతిసారి సర్వర్ లేదని చెప్పడం మేం కూడా అలాగే సర్లే అని అనుకునేవాళ్లం. కానీ మూడు నెలలు గడిచినా తర్వాత డిలీట్ అయితే మరణించామని నిర్ధారించి గవర్నమెంట్ మా పెన్షన్‌ని కొట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పింఛన్ చేసుకోవాలంటే నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కానీ మూడు నెలలు మళ్లీ తిరిగి మా ఖాతాలలో జమ కావని మూడు నెలలు తీసుకోకపోతే రూ.6000 మళ్లీ తిరిగి రావని, పెన్షన్ రాకపోవడంతో ఇంట్లో సరిగ్గా తినలేమని, ఆ డబ్బులతోనే నిత్యావసర సరుకులు తీసుకొచ్చిని ప్రతినెల కాలం వెళ్లదీస్తున్నామని పింఛన్‌దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా పింఛన్ డబ్బులు వచ్చేలా చూడాలని పెన్షన్‌దారులు కోరుతున్నారు.



-సమస్యను పరిష్కరిస్తాం:

మండల ఎంసీ మహేందర్

గత రెండు, మూడు నెలల నుంచి డివైస్ సమస్య ఉందని మాకు సమాచారం ఇవ్వలేదు. అంతేకాకుండా కజ్జర్ల గ్రామంలో గత రెండు, మూడు నెలలుగా పింఛన్ డబ్బులు ఇవ్వలేదని కూడా మాకు సమాచారాన్ని తెలియజేయలేదు. పోస్ట్‌మాన్ దగ్గర కజ్జర్ల గ్రామానికి సంబంధించిన డివైస్ ఒకటి , దేవాపూర్ గ్రామానికి సంబంధించిన డివైస్ ఒకటి అంటే మొత్తం రెండు ఉన్న ఒకటి చెడిపోయిన మరోక దానితో పెన్సన్ డబ్బులు లబ్దిదారులకు అందించవచ్చని పేర్కొన్నారు.

# సామాన్యుడి కన్నీళ్లు పెట్టిస్తున్న బీజేపీని తరిమికొట్టాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సామాన్యుడి కడుపులు కొడుతున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే ఆది మన కేంద్ర ప్రభుత్వమేనని బీఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేవాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ పార్టీ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాలలో ఎన్నికల అయిన వెంటనే సామాన్య గృహిణిల గ్యాస్ సిలిండర్‌లపై రూ.50 పెంచడం, కమర్షియల్ సిలిండర్ ధరను ఏకంగా 350 వరకు పెంచడం బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ల ధర రూ.500 నుంచి ఏకంగా 1300 రూపాయల వరకు పెంచడం కేంద్రంలో ఉన్న బీజేపీ వల్లేకే సాధ్యమన్నారు. పేదల పక్షపాతి ఆపద్బాంధవుడు అని చెప్పుకునే ప్రధాన మంత్రి మోడీ పేదల కడుపులో కొట్టడం వాళ్లను కన్నీళ్ల పాలు చేయడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ వెంకటేష్, సర్పంచ్ మహేందర్ యాదవ్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి, మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా, ప్రకాష్, జావిద్, గడుగు పొచ్చన్న, గజానంద్, శాస్త్రి, సంతోష్, నర్సిములు, రాజశేఖర్, బాపన్న, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా కష్టపడి చదువుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ యానువల్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమ అతిథులకు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం చైర్మన్‌ను శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషకంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలకు అనుగుణంగా జాతీయ జెండాను చేతపట్టుకొని విద్యార్థినులు నృత్య ప్రదర్శనలు చేశారు. అదేవిధంగా సినీ, జానపద గీతాలకు తగ్గట్లుగా చేసిన ప్రదర్శనలు అలరించాయి. తోటి విద్యార్థినులు కేరింతల నడుమ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తూ అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు ప్రయివేట్ కళాశాలలకు దీటుగా ఇక్కడి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షనీయమని పేర్కొన్నారు. జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణానికి మూడెకరాల స్థల కేటాయింపుతో సహా నలబై కోట్ల నిధులు మంజూరయ్యాయని వివరించారు. ఈకార్యక్రమంలో డీఐఈఓ రవీందర్, ప్రిన్సిపాల్ భగవండ్లు, లెక్చరర్లు సరిత, ప్రేమ్‌రెడ్డి పాల్గొన్నారు.

# నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ ఉత్తమ్

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నూతన ఏపీఎంగా రాథోడ్ ఉత్తమ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు కొమురం భీం జిల్లా చింతమానేపల్లి మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తుండే వారు. అక్కడ నుంచి ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలానికి బదిలీపైన రావడం జరిగింది. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏపీఎం రాథోడ్ ఉత్తమ్‌ను మండల సమైక్య అధ్యక్షురాలు వనజ, కార్యదర్శి విజయ, మండల సీసీలు, మండల వీఓఏలు, సమాఖ్య సిబ్బంది ఆహ్వానించారు.



ఆదిలాబాద్ వార్త

# గిరిజన శాఖ మంత్రిని కలిసిన బోథ్ ఎమ్మెల్యే

బోథ్, ప్రభాతవార్త:



గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బోథ్ నియోజకవర్గంలో గల నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయాలని, 2వ విడతలో మరికొన్ని బీటీ రోడ్లు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి

బోథ్, ప్రభాతవార్త:



పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలో రఘునాథ్‌పూర్ గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు, గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతిసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. గృహ అవసరాల సిలిండర్ ధరను రూ.50, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.350ల మేర భారీగా పెంచిందన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే ఇంత భారీగా సిలిండర్ ధరలు పెంచడం దారుణమన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధాన మంత్రి మోడీ ఇచ్చిన కానుకనా ఈ సిలిండర్ ధరల పెంపు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం రాక ముందు రూ.400 ఉన్న సిలిండర్ ఇప్పుడు రూ.1160 దాటి రూ.1200లకు చేరుకుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గురువారం కొత్తగా నిర్మించబోయే హెచ్‌పీ పెట్రోల్ బంక్ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ నటరాజ్ పరిశీలించారు. పెట్రోల్ బంక్ పెట్టడానికి సరైన పద్ధతిలో ఉందో లేదో అని స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్ఓ పవన్‌చంద్ర, ఆర్ఐ నాగోరావ్ తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం రోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలకు జరుగుతున్న అ న్యాయం గురించి, తమ జీతభత్యాల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కిందిస్థాయి ఉద్యోగులమైన మేము గ్రామస్థాయిలో పనిచేస్తున్న మమ్ములను ప్రభుత్వం గుర్తించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మన రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎటువంటి బెనిఫిట్స్ లేవని, అదే పక్క ఉన్న రాష్ట్రాలలో చూసినట్లయితే అన్ని రకాల బెనిఫిట్స్ పొందుతున్నారని తెలియజేశారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెన్షన్ టీచర్లతో సమానమైన వేతనం ఇస్తున్నారని, మన రాష్ట్రంలో అవేమీ లేవని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీచర్లతో సమానమైన వేతనం ఇస్తానని చెప్పిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉద్యోగులు 1972 గ్రాటివిటిని వర్తింపచేయాలని అన్నారు. మూడు సంవత్సరాల నుంచి రేషన్ షాపు,ట్రాన్స్‌పోర్టు చార్జీలు వెంటనే చెల్లించాలని, ఆరోగ్య లక్ష్మి మెనూ ఒక్క రూపాయి 15 పైసల నుంచి ఐదు రూపాయలకు గర్భిణీ, బాలింతలకు రెండు రూపాయల 40 పైసల నుంచి పది రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ 14,19, 8 లను సవరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండల, గ్రామాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మోహన్‌రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

రైతు సమస్యలపై నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ మా నియోజకవర్గంలోని రబీ సీజన్‌లో రైతులు చలికాలంలో పదునకు పండే శెనగని సాగు చేస్తారని, ఈ సంవత్సరం శెనగ పంటకి బోరుబావితో నీరు పారిస్తూ ఎకరానికి 8 కుంటలు, 9 కుంటలు శెనగపంట ఉత్పత్తి చేయడం జరిగిందని తెలిపారు. సొసైటీలో తెలంగాణ సర్కార్ ఎకరానికి 5 కుంటలు కొనుగోలు మాత్రమే చేస్తున్నదని, మిగిలినవి రైతులు బయట దళారులకు అమ్ముకుంటే క్వింటాళ్‌కు రూ.4 వేలు మాత్రమే ధర ఉన్నది కాబట్టి దయచేసి రైతులు పండించిన పంటమొత్తం కొనుగోలు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో



ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జె.సుభాష్, డి. శ్రీనివాస్, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండలంలోని బ్రాహ్మణగాంలో రూ.20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రాంరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వలన రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, ఎంపిటిసి సునీత పోశెట్టి, పిఏసి ఎస్ మాజీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి



మంత్రివార్ గంగాధర్, నాయకులు కిష్టయ్య, గౌతమ్, వార్డు సభ్యులు, అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పోరుయాత్రను విజయవంతం చేయండి

**- డిసిసి అధ్యక్షులు దొడ్డికింది ముత్యంరెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే హాత్ సే హాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు దొడ్డికింది ముత్యంరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం రోజు ముధోల్ నియోజకవర్గంలో విలేకర్లతో ముత్యంరెడ్డి మాట్లాడారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసినటువంటి భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రేపు సాయంత్రం 3 గంటలకు హాత్ సే హాత్ జోడోయాత్ర కొనసాగుతుదన్నారు. దీనికి రాష్ట్ర, కేంద్రం నుంచి సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, మాజీ టిపిసిసి అధ్యక్షులు ఉత్తంకుమార్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహా, మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఏఐసిసి ఇంప్లిమెంటేషన్ కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మోడీ ప్రభుత్వం పెంచినటువంటి ధరలను తగ్గించాలని, ఇందుకు దేశవ్యాప్తంగా చేస్తున్నటువంటి రాహుల్‌గాంధీకి మద్దతుగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకత్వం మొత్తం పాదయాత్ర చేస్తున్నటువంటి సంగతి విధితమే. దేశంలో ప్రతీ సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నటువంటి నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి, రాష్ట్రంలో టీఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి అరాచకాలకు చరమగీతం పాడాలనే దృఢ సంకల్పంతో రేపు సాయంత్రం ప్రారంభమయ్యే కాంగ్రెస్ పార్టీ పోరుయాత్రకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై యాత్రని విజయవంతం చేయవల్సిందిగా డిసిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి ఆనందరావు పటేల్, యువజన కాంగ్రెస్ పార్టీ అలూర్ ప్రశాంత్, కుభీర్ మండల అధ్యక్షులు జయరాం నాయక్, బాసర మండల అధ్యక్షులు రామేశ్వర్ దేశ్‌ముఖ్, యువజన కాంగ్రెస్ నాయకులు నకిడి నవీన్, సూర్యవంశీ సాయినాథ్ పటేల్, పండరి గౌడ్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడోయాత్ర పెద్ద ఎత్తున తరలివాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

హాత్ సే హాత్ జోడోయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా హాత్ సే హాత్ జోడోయాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మార్చి 3 నుంచి సాయంత్రం 4 గంటలకు భైంసాలోని శివాజీ చౌక్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర ఉంటుందని, ఆపైన సాయంత్రం 7 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. అలాగే మార్చి 4న సాయంత్రం 4 గంటలకు (నిర్మల్) సిర్గాపూర్ నుంచి నిర్మల్ వరకు పాదయాత్ర, సాయంత్రం 7 గంటలకు శివాజీ చౌక్ దగ్గర కార్నర్ మీటింగ్, మార్చి 5న సాయంత్రం 4 గంటలకు వద్యాల్ నుంచి లక్ష్మణచాంద వరకు పాదయాత్ర, 7 గంటలకు గాంధీ విగ్రహం దగ్గర కార్నర్‌మీటింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మార్చి 6న సాయంత్రం 4 గంటలకు కొరిటికల్ నుంచి మామడ వరకు పాదయాత్ర, సాయంత్రం 7 గంటలకు శివాజీచౌక్ దగ్గర కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

# నిర్మల్ వార్త

## అన్నదమ్ముళ్ల ఆదర్శం

సారంగాపూర్, ప్రభాతవార్త :



తల్లి కడుపులో ఉండి కొట్టుకుంటూ పుట్టుకొస్తున్న అన్నదమ్ముల రోజులివి. ఒకే తల్లి రక్తం పంచుకుని పుట్టి ఒకరిరక్తం మరొకరు కళ్లా చూసుకుని కఠినమైన కాలమిది. అలాంటి రోజుల్లో కొట్ల బి శాంతినగర్ గ్రామానికి చెందిన నరేష్, నవీన్ పేరుగల అన్నదమ్ములు ఒకరిపట్ల మరొకరు ప్రేమానుబంధాలను చాటుకున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నరేష్ తమ్ముని నవీణ్ వివాహం నెల క్రితం జరుగడంతో అన్నదమ్ములిద్దరూ భార్యలతో కలిసి నిర్మల్ జిల్లాలోని అమ్మ వృద్ధాశ్రమంలో అనాధలకు భోజనాలు ఏర్పాటుచేసి అన్నదానం చేసి రోజంతా వారితో కాలక్షేపం చేశారు. వారితోపాటు పుష్పలత లక్ష్మి, అక్షయ, సాయి ప్రవీన్, రూపేష్, దినేష్, మిత్రులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను వెంటనే తగ్గించాలి : బీఆర్ఎస్

ముధోల్, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ సిలిండర్లపై పెంచిన ధరలకు నిరసనగా ముధోల్ మండల కేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి భైంసా-నిజామాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిలిండర్‌పై ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పేదలను ఆదుకుంటామన్న కేంద్ర ప్రభుత్వం పేదల కడుపుకొట్టి ధనికుల కడుపు నింపుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయానికి ఎలక్ట్రిక్ డోలు అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయానికి కాల్వగడ్డకు చెందిన సిరిగ వసుధ ధర్మేంధర్ దంపతులు మేళతాళం( ఎలక్ట్రిక్ డోలక్) కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మెన్ కొడుకుల గంగాధర్, స్థానిక కౌన్సిలర్ బిట్లింగు నవీన్‌లు ఘనంగా సన్మానించారు. అమ్మవారి దయ వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదుముల్ల పద్మాకర్, కో ఆప్షన్ సభ్యులు చిలుక గోవర్ధన్, ఆలయ పూజారి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆయిల్‌పామ్ పంటసాగు విస్తీర్ణం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ప్రభాతవార్త, మంచిర్యాల ప్రతినిధి :





జిల్లాలో ఆయిల్‌పామ్ పంట సాగు విస్తీర్ణం పెరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ఆయిల్‌పామ్ నర్సరీని ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, ఉద్యాన, మంచిర్యాల,చెన్నూర్ పట్టుపరిశ్రమల శాఖ అధికారులు కందుల సహజ,తిరుపతితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరానికి పామ్ అయిల్ దిగుమతికి అయ్యే 70 వేల కోట్ల రూపాయల ఖర్చును తగ్గించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రానున్న 4 సంవత్సరాల్లో దాదాపు 20 లక్షల ఎకరాలల్లో ఆయిల్‌పామ్ సాగు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, జాతీయ నూనె గింజన ఉత్పత్తి మిషన్‌లో భాగంగా ఈ సంవత్సరం 2 లక్షల ఎకరాలు ఆయిల్‌పామ్ సాగు చేపట్టనుందని, 2022-23 సంవత్సరానికి గాను జిల్లాలో 731 మంది రైతులతో 2 వేల 700 ఎకరాలలో అయిల్‌పామ్ సాగు చేపట్టవలసి ఉండగా 2020-21 సంవత్సరంలో 109 సంవత్సరంలో 109 మంది రైతులు 284 ఎకరాలు, 2020-22లో 75 మంది రైతులు, 270 ఎకరాల్లో ఆయ్‌పామ్ మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం ఇంత వరకు 150 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. భీమారం ఆయిల్‌పామ్ నర్సరీలో సరిపడా మొక్కలు లభ్యముగా ఉన్నాయని, నీటి సదుపాయం ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులను ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని తెలిపారు. ఒక ఎకరానికి ఒక సంవత్సరం వయసు గల 57,50 మొక్కలు ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో ఈ సంవత్సరం 2 వేల 442 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, జిల్లాలోని ఆసక్తి గల రైతుల నుండి ఆయిల్‌పామ్ సాగు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని నిర్ధేశిత లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. ఆయిల్‌పామ్ గెలల విక్రయానికి ఇబ్బంది లేకుండా మ్యాట్రిక్స్ సంస్థ వారు నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తారని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సంస్థ గెలలు కొనుగోలు చేయడం జరుగుతుందని, మధ్యవర్తులు, దళారులు ఎవరు ఉండరని, ఎకరానికి కనీసం 1 లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుంనది తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలో 3 సంవత్సరం వరకు అంతర పంటగా కూరగాయలు, పసుపు,సర్వే లాంటి పంటలు సాగు చేసుకోవచ్చని, ముంపు ప్రాంతాలలో ఆయిల్‌పామ్ మొక్క వరద తాకిడి తట్టుకుంటుందని, ప్రతీ నెలలో సంవత్సరం అంతట గెలల దిగుబడి, విక్రయం ద్వారా ఆదాయం పొందవచ్చని, క్రిమి కిటకాలు, తెగుళ్ల చాలా తక్కువని, ప్రతికూల వాతావరణానికి తట్టుకుంటుందని తెలిపారు. సంవత్సరంలో సం, రుతువులోను ఒక్కసారి కూడా పనివాళ్ల అవసరం ఉండదని, భూమి దున్నుట, ఇతర భూమి పనులు 3వ సంవత్సరం తరువాత ఉండవని, కోతులు, అడవి పందుల బెడద ఉండదని, ఆయిల్‌పామ్ గెలలను ఎవరు దొంగిలించలేరని తెలిపారు. ఒక్క మొక్కకు ఒక్క రోజుకు 150 నుండి 200 లీటర్ల వేసవిలో 300 లీటర్ల వరకు నీటి అవసరం ఉంటుందని, 2 ఇంచుల బోరుతో ఎకరాల ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయవచ్చని, వేసవిలో మార్చి నుండి మే నెలలకు 3 నుండి 4 గంటల వరకు డ్రిప్ ద్వారా నీటిని అందించవసలి ఉంటుందని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కల ఎదుగుదలకు, మంచి దిగుబడికి సమతూల్యమైన, సవృద్ధి పరిమాణంలో పోషక పదార్థాలు అవసరం ఉంటాయని, సేంద్రీయ పద్దతిలో అధిక దిగుబడి పొందవచ్చని తెఇపారు. మొక్క నాటిని 4వ సంవత్సరం నుండి ఎకరాకు 6 నుండి 8 టన్నుల ఆయిల్‌పామ్ గెలల దిగుబడి వస్తుందని, 10వ సంవత్సరము నుండి 20 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగలకు 100 శాతం రాయితీ, వెనుకబడిన కులాల సన్నకారు/చిన్నకారు రైతులకు 90 రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, లబ్దిదారులు జాతీయ ఉపాధిహామీ పథకం, బ్యాంకు ఋణములు ద్వారా కూడా అయిల్‌పామ్ పంట సాగు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

- కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల అరెస్టులు అప్రజాస్వామికం
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ
- రైతుల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లాలోని దండేపల్లి మండలంలో సాగునీటి కోసం రైతులు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా గురువారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జిల్లా బంధును పోలీసులు నిర్వీర్యం చేశారకు. వర్తక, వాణిజ్య సంస్థలు బంద్ పాటించాలని కోరుతూ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా కడెం ప్రాజెక్టు ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఐతే బందు నేపథ్యంలో జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టడం కోసం కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నం చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు బంద్‌ను విఫలం చేయడానికి రంగంలోకి దిగారు. ఒకరిద్దరు మున్సిపల్ కౌన్సిలర్లనఉ ముందస్తుగా ఇంటి వద్ద అరెస్ట్‌చేసిన పోలీసులు దుకాణాలను మూసివేయించాలని ప్రయత్నం చేసిన కార్యకర్తలను బలవంతంగా అరెస్ట్‌చేశారు. కూరగాయల మార్కెట్ రోడ్‌వైపు వెళ్తున్న నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి కార్లు,ఆటోలలో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖను పోలీసులు అదుపులోకి తీసుకుని దారిమధ్యలోనే విడిచిపెట్టారు.

- రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళన
- రైతు రాజ్యం అంటూనే

రైతులకు అన్యాయం చేస్తున్న టీఆర్ఎస్...





అరెస్టులతో రైతుల హక్కులను హరించే అధికారం ప్రభుత్వానికి లేదని, వారికి న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగుతుందని డిసిసి అధ్యక్షురాలు సురేఖ అన్నారు. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న తమని అరెస్ట్ చేయడం సమంజసం కాదని అన్నారు. దండేపల్లి మండలంలో యాసంగి పంట పొలాలు నీరులేక ఎండిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా కడెం ప్రాజెక్టు ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు బలగాలతో ప్రజల హక్కులను కాలరాస్తుందని పలువురు నేతలు మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఎన్నో గొప్ప పథకాలు కార్యక్రమాలతో ముందుకు తీసుకు రావడం జరిగిందని, అందులో భాగంగా ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా దామోదర్‌రెడ్డి, సంతోష్, అశోక్, భూమన్న, రమేశ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్**

బేల, ప్రభాతవార్త:



గ్రామీణ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహబంధం ఏర్పడుతుందని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని దైగావ్ గ్రామంలో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్ వీక్షించారు. అనంతరం గెలుపొందిన కిన్వాట్ టీంకు మొదటి బహుమతిగా ఆదిలాబాద్ శాసన సభ్యులు జోగురామన్న తరపున రూ.41000 మొదటి బహుమతిగా మండల నాయకులతో కలిసి అందిచారు. రెండవ బహుమతిగా దహీగావ్ మేస్త్రి టీంకు రూ.21000 అందించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అక్షిత సతీస్ పవర్, ఎంపీపీ వనిత గంభీర్ ఠాక్రే, స్థానిక సర్పంచ్ అంబుతాయి విటల్ వరాడే, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రమోద్‌రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వట్టిపెల్లి ఇంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మస్కే తేజ్‌రావు, దేవన్న, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయండి

నర్సింహులపేట, మార్చి 2, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్‌పై బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవెందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలతో సామాన్యులకు పెను భారంగా మారిందన్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తలపెట్టిన ధర్నాకు మండలంలోని ప్రజాప్రనిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.

# అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది

జైనూర్,ప్రభాతవార్త :



అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావులు అన్నారు. గురువారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదినాన్ని పురస్కరించుకొని జైనూర్, లింగాపూర్ ప్రభుత్వాసుపత్రులలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. జైనూర్ సామాజికి ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు కేక్‌కట్ చేసి, కొండపటార్ పాఠశాలలో విద్యార్థులకు పలకలు, పుస్తకాలను పంపిణి చేశారు. మధ్యాభోజన అన్నదాన ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు తనయుడు అంకిత్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అబుతాలిబ్, ఎంపిపి తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, భారాస మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాలా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మడావి భీంరావు, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, నాగోరావు, గోవింద్‌రావు, సమాధాన్, ప్రధాన కార్యదర్శి ముండే సతీష్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## పీఎస్‌బిపై అవగాహన కార్యక్రమం

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని లగ్గాం గ్రామంలో గురువారం ఫాస్పరస్ సాలిబులేటింగ్ బ్యాక్టీరియా(పీఎస్‌బి)పై గ్రామ రైతులకు మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి శోభన్‌లు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎస్‌బి బ్యాక్టీరియా భాస్వరరాన్ని వాడటం వలన నేలను సారవంతం చేసుకొని, పెట్టుబడుని తగ్గించుకోవచ్చని అన్నారు. పీఎస్‌బి వాడటం వల్ల చాలా ఉపయోగం ఉంద న్నారు. రైతులు వీటిని పద్దతి ప్రకారం వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మొరే తిరుపతి, ఇంగిలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## దాతలు ముందుకు రావడం అభినందనీయం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరీద్ ఉద్దీన్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ నగర్, సాయినగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు గురువారం రోజు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావ పంపినీ చేశారు. కాలనీకి చెందిన రవీంధర్ విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, పళ్లాలు వితరణ చేశారు. ఈ సందర్భగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ బిజేపిదే

దంతాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త

దేశంమొత్తం బీజేపీ వైపే చూస్తుందని ఎక్కడ ఉప ఎన్నికతోపాటు సాదారణ ఎన్నికలు జరిగినా మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలల్లో ఏర్పడుతున్నాయని డోర్నకల్ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న సాదారణ ఎన్నికల్లో డోర్నకల్ నియోకవర్గం పై బీజేపీ జెండాను ఎగురవేయడం ఖాయం అని, ప్రజలు రెడ్యా పాలనను అంతం చేసేందుకు సిద్దంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల అధ్యక్షుడు సందెళ్ల శ్రీనివాస్, పూర్ణచందర్,సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మూడు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ మెజారిటి రావడం పట్ల టపాకాయలు పెల్చి సంబరాలు జరుపుకున్నారు

## .గ్యాస్ పెంపుతో నిరసన సెగ

తొర్రూరు రూరల్, మార్చి 02, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ ఆధ్వర్యంలో తొర్రూరు గాంధీ సెంటర్‌లో గ్యాస్‌సిలిండర్‌లతో నిరసన తెలిపారు. అనంతరం సంఘం డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. గ్యాస్ కంపెనీలకు లాభాల కోసం కేంద్రప్రభుత్వం రూ.50 ఒక్కొ గ్యాస్ సిలిండర్‌పై పెం చడం అన్యాయం అన్నారు. కొన్ని రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే పెంచడం అంటే రానున్న రోజుల్లో మరిన్ని నిత్యావసర వస్తువులపై ధరలు పెంచే ప్రమాదం లేకపోలేదని అనుమానాన్ని వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు

రెబ్బెన,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం రెబ్బెన మండలంలోని మండల బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకుని ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విఓఏల గౌరవవేతనం పెంచాలి

తొర్రూరు రూరల్, మార్చి 2, ప్రభాతవార్త



అనేక సంవత్సరాలుగా ఐకెపి కేంద్రాలల్లో విదులు నిర్వహిస్తున్న మహిళలకు గౌరవవేతనాన్ని పెంచాలని విఓఏల మండల అధ్యక్షుడు సంకినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని డిఆర్‌డిఎపిడికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేవిధంగా పనిచేయడం జరుగుతుందని, ఇతర సమస్యలపై పరిష్కారం చూపుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నామని అందుకు పనికితగిన వేతనాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్,మంజుల, సకీన, మమత,శిరీష,రాధిక,మురళి,కవిత,రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటివెలుగు

దంతాలపల్లి, మార్చి 02, ప్రభాతవార్త

గత నెలలో మం డలవ్యాప్తంగా ప్రారం భమైన కంటివెలుగు కార్యక్రమం మండలం లోని వివిధ గ్రామా లలో కొనసాగుతుం ది. దానిలో భాగంగా గురువారం మండ లంలోని నిదానపురం గ్రామంలో సర్పంచ్ పెండ్యాల నరేష్ కంటివెలుగులో భాగంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దూబాకుల వెంకన్న, వైద్యాధికారులు బాలాజీ, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## శ్రమదానంతో గుంతల పూడ్చివేత

కౌటాల,ప్రభాతవార్త :



మండలంలోని చింత ఒర్రె వద్ద గల కల్వ ర్టుకు ఇరువైపులా గుంత లు ఏర్పడ్డాయి. దీంతో కౌటాల నుండి సిర్పూర్ వెళ్లే వాహనదారులు ఎంతో ఇబ్బందులు ప డుతున్న అధికారులు పట్టించుకోకపోవడం చూసి మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన గోగర్ల పద్మాకర్, కౌటాల గ్రామానికి చెందిన ఎల్ములె సంతోష్‌లు గమనించి కల్వర్టు పక్కనే ఉన్న మొరం తీసి కల్వర్టుకి ఇరువైపులా ఉన్న గుంతలను పూడ్చివేశారు. అధికారులు చేయాల్సి న పనిని పద్మాకర్, సంతోష్‌లు శ్రమదానం చేసి గుంతలను పూడ్చడంతో చూసిన వాహనదారులు వారిని అభినందించారు. ఇదివరే పద్మాకర్ శ్రమదానంతో గ్రామాల్లో గుంతలు పూర్చి అందరితో భేష్ అనిపించుకున్నాడు.

## బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో గురువారం రైతుల ధర్నాకు మద్ద తుగా వెళ్లేందుకు సిద్ధ మైన బీఎస్పి సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సే న్‌ను బెజ్జూర్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని కౌటాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివాసి సంఘాల ఉమ్మడి జిలాళ్ల కన్వీనర్ సోయం చిన్నయ్యను అరెస్టు చేసి పెంచికల్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టుకు భయపడేది లేదని సీఎం కేసిఆర్ ఆదివాసీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అర్షద్ హుస్సే న్ అన్నారు. దీంతో నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని అక్రమంగా అరెస్టు చేసిన బీఎస్పి, ఆదివాసి, దళిత నాయకులను వెంటనే విడుల చేయాలని బీఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి నాయకులు ఆత్రం సాయన్న, నందయ్య, ఇస్తారి, మోహన్‌రావు, జీవన్, సల్మాన్, నీలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు


ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండలంలోని బాబాపూర్ ఎంపీయుపిఎస్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసిల ఫొరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్,పెన్సిల్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రం అంకిత్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, రాపర్తి కార్తిక్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, గోపాల్‌నాయక్, సర్పంచ్ వరలక్ష్మి, రిపోర్టర్ దాందాస్, మైనార్టీ నాయకులు నిసార్,తాజ్, ఇమ్రాన్,అహ్మద్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాలకు జ్ఞాన సంపదను అందించేది పుస్తకం

- కవులకు, కళాకారులకు పుట్టినిల్లు కరీంనగర్ - మంత్రి గంగుల కమలాకర్







**కరీంనగర్, ప్రభాతవార్త :** సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ గూగుల్ వంటివి ఇప్పటికీ పుస్తకాల ద్వారానే సమాచారాన్ని సేకరిస్తున్నాయని, ఎంతటి వారినైనా ప్రభావితులను చేసి మహోన్నతమైన వ్యక్తులుగా మార్చేశక్తి ఉన్న పుస్తకాలను భావితరాలకు జ్ఞాన సంపదగా అందించాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాకాల యశోదారెడ్డి వేదికపై నిర్వహించిన పుస్తక మహోత్సవ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జ్ఞాన సంపదను భద్రపరిచి భావితరాలకు అందించే పుస్తకాలతో జ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతామన్నారు. ఒక పుస్తకాన్ని చదవడం ద్వారా మన జీవన విధానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోగలుగుతామన్నారు. సిఎం కేసీఆర్ కూడా పుస్తకాల ద్వారా చరిత్రను తెలుసుకొని ప్రత్యేక రాష్ట్రం సాధించారన్నారు. చిన్నతనంలో చదివిన నవలలు, పుస్తకాల ఆధారంగా లభించిన స్ఫూర్తితో ఉద్యమంలో చురుకుగా పాల్గొని జ్ఞానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, సిపి సుబ్బారాయుడు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, నగర మేయర్ వై.సునిల్‌రావు, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణరావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదలపై బిఆర్ఎస్ నిరసన





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదలపై బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్వర్యంలో అంబెద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డిజిల్ ధరలను పెంచడం ద్వారా రవాణ వ్యవస్థపై తీవ్ర ప్రభావంతో నిత్యవసర సరుకల ధరలు పెరగడం జరిగిందన్నారు. ధరలు పెరగడంతో ప్రజలకు అర్ధికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ, వాణిజ్య సముదాయల సిలిండర్ ధరలు పెరగడంతో మరింత అర్ధిక ఇబ్బందులు గురి అవుతారని అన్నారు. గత ప్రభుత్వంలో సిలిండర్ ధర 410 రుపాయలను బిజేపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 1175 రుపాయలు పెంచడం జరిగిందన్నారు. తెలంగాణలో ప్రజలకు అన్ని రంగాలలో ఉపాధి కల్గి విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కేసిఆర్ దేశంలో సంక్షేమ పథకాలతో ప్రజలందరకి సేవలు చేయడం కొరకు బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల అశీర్వాదంతో దేశంలో పాలన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, నాయకులు బొల్లి రాంమోహన్ పాల్గొన్నారు.

**సిపిఐ అధ్వర్యంలో దిష్టి బోమ్మ దగ్దం..:** గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ రాజన్న సిరిసిల్ల కమిటి ప్రధాన కార్యదర్శి గుంటి వేణు అద్వర్యంలో గాంధీచౌక్‌లో ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బిజేపి పార్టీ అంతర్జాతీయ మహిళ దినోత్సవం ముందే భారతదేశంలో గ్యాస్ ధరలు పెంచి పెద్ద కానుక అందించడం జరిగిందని హేళన చేశారు. డిజిల్, పెట్రోల్ వంటి ధరలు పెంచి సామ్యానల నడ్డి కేంద్ర ప్రభుత్వం విరిచింది అన్నారు. బిజేపి కార్నర్ మీటింగ్‌లలో ప్రజలందరు నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం రవి, రాములు, రమేష్, చంద్రయ్య, నాగరాజు, లక్ష్మణ్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

**సామాన్యులపై భారాలు తగ్గించాలి..:** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ 50 రుపాయలు కమర్షియల్ గ్యాస్ 350 రుపాయలు పెంచడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బోమ్మ దగ్ధ చేశారు. బిజేపి అధికారంలో రాకముందు 450 రపాయలు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర 1200 పెంచడంతో సామాన్యులకు భారంగా మారిందన్నారు. బిజేపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం కన్నా కీడు చేయడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోడం రమణ, అన్నదాస్ గణేష్, శ్రీధర్, రాజశేఖర్, శ్రీరాం, రమేష్, గోవిందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధృవీకరణ పత్రాల సమర్పణకు నేడు తుది గడువు

- అర్హులై ఉండి ధృవీకరణ పత్రాలు అందజేయని వారు అందజేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు మత ధృవీకరణ పత్రాలను ఈనెల 3 తేదినా జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్‌కె డిజి స్కూల్ నందు తమ వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు ఆధార్‌కార్డు జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, కుల ధృవీకరణ పత్రం జిరాక్స్, ఆదాయం దృవీకరణ పత్రం జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్(తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తప్ప), పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్‌కె డిజి స్కూల్ నందు తమ వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. ఈనెల 3వ తేదినా ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధృవీకరణ పత్రాలను స్వీకరిస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ పుష్కరోత్సవ ప్రయుక్త బ్రహ్మోత్సవ వేడుకలు

- పాల్గొన్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ పుష్కరోత్సవ ప్రయుక్త బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం జరిగిన ఈ వేడుకల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వార్లు పాల్గొన్నారు. గురువారం సుప్రభాత సేవ, ప్రాతరార్ధన, సేవా కాలం, స్వామి వారిచే తీర్ధ గోష్టి, ద్వారా తోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన, మూల, మాల, మంత్ర, జప, హోమ, తర్పణ, అర్చనలు, పంచసూక్త పరివార, ప్రాయశ్చిత్త హవనములు, ద్వారా బలిహరణ, మహాపూర్ణాహుతి, కుంభయాత్ర, శ్రీ స్వామివారి హస్తాల మీదుగా కుంభ సంప్రోక్షణ, మంగళనీరాజనం, శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, స్వామివారి అనుగ్రహ భూషణం నివేదన, శాతుమూర్తై, యాజమానులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, ఆయన సతీమణి కల్యాణి శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఆయన సతీమణి సవితా, ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు, ఆయన సతీమణి శ్రీదేవి, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, ఆయన సతీమణి జయశ్రీ, పోతన కాలనీలోని అశేషమైన స్వామివారి భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు శ్రీ జగన్నాథ ఆచార్యులు, వారి బృందం శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం

# రూ. కోటి 1.73 లక్షలు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 63 రోజులకు గాను నగదు ఆదాయం రూ. ఒక కోటి ఒక లక్ష 73వేల 995 ల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇందులో మిశ్రమ బంగారం 92 గ్రాములు, విశ్రమ వెండి మూడు కిలోల 700 గ్రాములు, 40 విదేశీ కరెన్సీలను భక్తులు కానుకల రూపంలో హుండీలో వేయగా వాటిని లెక్కించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, సూపరిండెంట్ జెమిని శ్రీనివాస్‌తో పాటు దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ వాహనాల ద్వారా మహిళలు, బాలలు హెల్ప్ లైన్ నెంబర్ ప్రచారం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో చెత్త సేకరించరే వాహనాల ద్వారా మహిళలు, బాలల హెల్ప్ లైన్ నెంబర్ విస్తృత ప్రచారం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో చెత్త బండ్లను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గార్బెజ్ వెహికిల్‌లో మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రచారం కోసం రికార్డు చేసిన ఆడియోను జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ రోజూ గార్బేజ్ వెహికిల్‌లో ఈ ఆడియో తప్పనిసరిగా ప్రజలకు వినిపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ అధికారి కవిత, సఖి కేంద్రం ఉద్యోగులు, ఐసిపిఎస్ ఉద్యోగులు, చైల్డ్ లైన్ ఉద్యోగులు, పోషణ అభియాన్ స్టాఫ్ పాల్గొన్నారు.

